

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




సంపుటి 18 | సంచిక 130

ఆదివారం | 2 మార్చి 2025 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. తదియ రా.12.52, ఉత్తరాభాద్ర మ.12.20, వర్జ్యం రా.11.32 నుంచి 1.01 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.15 వరకు

## ప్రపంచ కర్మాగారంగా
# భారత్


6 లో

ప్రపంచ కర్మాగారంగా భారత్ రూపొందుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచ దేశాలు కొన్ని దశాబ్దాలుగా భారత్‌ను ఓ ఉప శాఖగా చూశాయని.. కానీ ప్రస్తుతం ఆ విధానం పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్‌ఎక్స్‌టీ కాన్‌క్లేవ్‌లో భాగంగా ప్రధాని మాట్లాడుతూ.. భారత్ గురించి చాలా సానుకూల వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాల ప్రజలు భారత్‌కు రావాలని కోరుకుంటున్నారన్నారు.

- సెమీకండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ ఇక్కడే
- ప్రస్తుత పరిణామాలపై ప్రపంచ దేశాల ఆసక్తి
- అనేక ప్రపంచ శిఖరాగ్ర సమావేశాలకు నాయకత్వం వహించిన ఘనత మనది
- భారత్ లో విపక్షాలు లుటియన్స్ జమాత్ మరియు ఖాన్ మార్కెట్ గ్యాంగ్‌గా మారాయి
- ఎన్ఎక్స్‌టి కాన్‌క్లేవ్ 2025లో ప్రధాని నరేంద్ర మోడీ

## కాలుష్యానికి
# చెక్


6 లో

- 15 ఏళ్లు దాటిన వాహనాలకు బంకుల్లో ఇంధనం బంద్
- ఢిల్లీ సర్కార్ సంచలన నిర్ణయం

## మణిపూర్‌లో స్వేచ్ఛాయుత
# వాతావరణం



6 లో

- ప్రజల రాకపోకలు పరిస్థితులపై అమిత్ షా సమీక్ష
- 8 నుంచి మణిపూర్‌లోని అన్ని మార్గాల్లో రాకపోకలు సాగేలా చర్యలు
- కేంద్ర మంత్రి షా ఆదేశాలు

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి
# బడ్జెట్‌లో ప్రాధాన్యం

- గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్కరి మొహంలో చిరునవ్వు లేదు
- గత పాలకులు అడవి పందుల్లా రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు
- పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది
- మే నెల నుంచి తల్లికి వందనం, ఉగాది నుంచి పీ4కు శ్రీకారం
- జూన్ నాటికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయు పోస్టులు భర్తీ చేసి పోస్టింగులిస్తాం
- చిత్తూరు జిల్లా జి.డి నెల్లూరులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ
- జి.డి. నెల్లూరులో 2 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్న సీఎం చంద్రబాబు నాయుడు

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చామని, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వ పాలన సాగుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్కరి ముఖాల్లో చిరునవ్వు లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. చిత్తూరు జిల్లా జి.డి. నెల్లూరులో పింఛన్ల పంపిణీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. బీసీ కాలనీలో గీత కార్మికుడు వాసు, ఎస్సీ కాలనీలో వసంతమ్మ ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్ అందజేశారు.



## ఏప్రిల్, మే నెలల్లో 44-46 డిగ్రీల ఉష్ణోగ్రతలు


6 లో

- మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత సాధారణం కంటే అధికం
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం

## తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు


3 లో

- పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు సస్పెండ్
- ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఖనిజ అక్రమ తవ్వకాలపై
# ఉక్కు పాదం

- ప్రభుత్వ పనులకు టీజీ ఎండీసీ నుంచే ఇసుక సరఫరా
- మైనర్ మినరల్స్ బ్లాక్ల వేలానికి టెండర్లు పిలవండి
- గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. గనుల శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.


3 లో

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో
# ఎనిమిది మంది మృతి

- మిగతావారి కోసం ముమ్మర గాలింపు
- సాయంత్రం వరకు మిషన్ పూర్తి చేసేందుకు యత్నం
- మంత్రి జూపల్లి కృష్ణారావు


3 లో

## రాయలసీమలో వలసలు
# లేకుండా చూస్తాం

- మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాల్లో మంత్రి నారా లోకేష్
- శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని పాదుకా పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్న



2 లో

## మహిళా దినోత్సవానికి
# మరిన్ని పథకాలు


3 లో

- పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తులు
- దేశంలో అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలని ఆదేశాలు
- ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క సమీక్ష

## అంతా ఇంతే!




సార్ కారు కాదు, ఆయన సైకిల్ ఎక్కుతాడట...

## రేవంత్‌ని ప్రజలు నమ్మే
# పరిస్థితి లేదు


3 లో

- అబద్ధాలు చెపితే.. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అబద్ధాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు.

## బీసీల చైతన్యానికి
# బీసీ బడి



3 లో

తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో బీసీ బడి సైతం ప్రారంభమైంది. బీసీలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నా ఉద్దేశంతో బీసీ బడిని సీనియర్ జర్నలిస్ట్ చామకూర రాజు వ్యవస్థాపక చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుండగా కె వి గౌడ్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్నారు.

- 2017లో బీసీ బడి ప్రారంభం
- గ్రామస్థాయి నుండి నగర స్థాయి వరకు చైతన్య కార్యక్రమాలు
- బీసీలు రాజకీయం, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధిపై దృష్టి
- సేవా కార్యక్రమాల్లో సైతం బీసీ బడి
- నాయకత్వ లక్షణాలు, డ్రెస్ కోడ్‌లపై తరగతులు
- బీసీ బడి ఫౌండర్ చైర్మన్‌గా కొనసాగుతున్న చామకూర రాజు
- కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న కెవి గౌడ్

## ఆశా వర్కర్లకు ఏపీ
# ప్రభుత్వం ఆసరా

- గ్రాట్యూటీ చెల్లింపునకు గ్రీన్ సిగ్నల్ ఒక్కొక్కరికి రూ.1.5 లక్షలు లబ్ధి
- 180 రోజుల ప్రసూతి సెలవుకు అంగీకారం
- పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంపు
- సీఎం నిర్ణయం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసిన మంత్రి సత్యకుమార్

ఆశా వర్కర్లకు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు తీపి కబురు అందించారు. వారు ఎప్పటినుంచో కోరుతున్న ప్రయోజనాల అమలుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రజలు,ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు మధ్య వారధులుగా నిలిచే ఆశాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పచ్చజెండా ఊపారు.


2 లో

# నీరా కేఫ్ కల్లుగీత కార్పొరేషన్ కు అప్పగించాల్సిందే



## ప్రభుత్వానికి గౌడ సంఘాల అల్టిమేటం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన నీరా కేఫ్ గౌడ జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని, అలాంటి నీరా కేఫ్ ను ప్రైవేటు వ్యక్తులకు కాకుండా భేరత్తుగా తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక ఆర్థిక సహకార సంస్థ కు అప్పగించాలని గౌడ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. టూరిజం కార్పొరేషన్ తో నీరా కేఫ్ కు ఎలాంటి సంబంధం లేకుండా కల్లుగీత కార్పొరేషన్ కు శాశ్వతంగా అప్పగించేంతవరకు పోరాటం కొనసాగిస్తామని గౌడ సంఘాలు ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చాయి. నీరా కేఫ్ ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 17వ తేదీన వేలాది మందితో మహాధర్నా కు గౌడ, కల్లుగీత సంఘాల సమన్వయ వేదిక పిలువునిచ్చింది. ఈ నేపథ్యంలో నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ లో శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ గౌడ సంఘాలు, గౌడ ప్రజాప్రతినిధులు, గౌడ ప్రముఖులు సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, శాసన మండలి మాజీ చైర్మన్ కె స్వామి గౌడ్, మాజీ మంత్రివర్యులు జి రాజేశం గౌడ్, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, కొండూరి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్, గౌడ సంఘాల నాయకులు పంజాల జైహింద్ గౌడ్, పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, అయిలి వెంకన్న గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్, డాక్టర్ బండి సాయన్న, అంబాల నారాయణ గౌడ్, వెంకట నర్సయ్య గౌడ్, సాయిలు గౌడ్, మోర్ల ఏడుకొండలు, చీకటి ప్రభాకర్ గ్డౌ, బొంగాని యాదగిరి గౌడ్, పటేల్ వెంకటేశ్ గౌడ్, ఉడుతల బాలకృష్ణ గౌడ్, జక్కె వీరస్వామి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పంజాల శ్రవణ్ గౌడ్, మోతే చక్రవర్తి గౌడ్, తదితరులు పాల్గొన్నారు. నీరా కేఫ్ గౌడుల ఆత్మగౌరవ ప్రతీక అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ఊరుకునేది లేదని, కల్లుగీత కార్పొరేషన్ కు అప్పగిస్తామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హామీ మేరకు మహా ధర్నాను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని చెప్పారు. పూర్తి హక్కులతో కల్లుగీత కార్పొరేషన్ కు అప్పగించకపోతే యథావిధిగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# టెన్త్ పిల్లలకు ఎందుకీ లంచ్ పరీక్ష

**రంజాన్ కోసం ఇష్టమొచ్చినట్లుగా పరీక్ష టైం టేబుల్ మారుస్తారా?**
**ఒక వర్గం కోసం మరో వర్గం వారిని ఇబ్బందికి గురిచేయడమేంది?**
**ఇదేనా కాంగ్రెస్ మార్క్ సమానత్వం?**
**తక్షణమే టెన్త్ పరీక్షల టైం టేబుల్ మార్చండి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈనెల 6 నుండి నిర్వహించే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 12.15 నుండి 3.15 గంటల వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమంజసం కాదు. ఆ సమయంలో విద్యార్థులు, అధ్యాపకులుసహా ప్రతి ఒక్కరూ లంచ్ చేసే సమయం. ఈ సమయంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు సాయంత్రం 4 గంటల తరువాత విధుల నుండి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. పాఠశాలల వేళలు సైతం ఉదయం 9.15 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4.15 గంటలకు ముగుస్తాయి. అయినప్పటికీ మళ్లీ రంజాన్ పేరుతో వేళాపాళా లేకుండా పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు కరెక్ట్? ఒక వర్గం వారిని మెప్పించేందుకు యావత్ విద్యార్థుల కడుపు మాడ్చడం న్యాయమా? తబ్లిగీ జమాతే వంటి విదేశాల్లో నిషేధిత సంస్థ మన రాష్ట్రంలో సభలు నిర్వహించుకుంటే ఏకంగా ప్రభుత్వ సొమ్మును ఖర్చు చేస్తున్నారు. రంజాన్ కు డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. రంజాన్ కు బహుమతులు అందిస్తారు. మక్కా వెళ్లేందుకు ఉచిత వసతి, రవాణా సదుపాయాలు కల్పిస్తారు. కానీ అయ్యప్ప, భవానీ, హనుమాన్ భక్తులకు మాత్రం ఎలాంటి మినహాయింపులూ ఇవ్వడం లేదు. హిందూ పండుగలకు ప్రత్యేక నిధులూ కేటాయించరు. పైగా నిబంధనల పేరుతో అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఇదేనా సమానత్వమంటే? హిందువులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత చులకనా? కాంగ్రెస్ తీరు తీవ్ర అభ్యంతరకరం. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలి. విద్యార్థులకు, అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా 10వ తరగతి ప్రీఫైనల్ పరీక్షా టైం టేబుల్ ను మార్చాలని కోరారు.

# ఖనిజ అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

- **ప్రభుత్వ పనులకు టీజీ ఎండీసీ నుంచే ఇసుక సరఫరా**
- **మైనర్ మినరల్స్ బ్లాక్ల వేలానికి టెండర్లు పిలవండి**
- **గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. గనుల శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు



చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందన్నారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీజీఎండీసీ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కె.శశాంక, గనుల శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్, టీజీఎండీసీ ఎండీ సుశీల్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణలో మల్టీప్లెక్స్‌లకు ఊరట

**రాత్రి11 తర్వాత పిల్లలకూ అనుమతి**
**తాజాగా తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలోని మల్టీప్లెక్స్‌లకు ఊరట కల్పిస్తూ తాజాగా తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 16 సంవత్సరాలలోపు పిల్లలను కూడా అన్ని షోలకు అనుమతించాలని తెలిపింది. ఈమేరకు జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సవరించింది. దీనిపై తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది. సినిమా టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా జస్టిస్ బి.విజయ్ సేన్‌రెడ్డి ధర్మాసనం ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వేళాపాలా లేని షోలకు పిల్లలు వెళ్లడం వల్ల వాళ్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం.. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు పదహారేళ్లలోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఆదేశించింది. అంతేకాకుండా, ఈ విషయంపై అన్నివర్గాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. ఈక్రమంలోనే హైకోర్టు ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. పిల్లల ప్రవేశంపై ఆంక్షల వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపింది. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునేవరకు హైకోర్టు విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని కోరింది. వారి వాదనలను పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. ప్రభుత్వం నిర్ణయం తీసుకునేవరకూ 16ఏళ్ల లోపు పిల్లలు థియేటర్లలోకి ప్రవేశించవచ్చని తెలిపింది

# తిరుమలను నో ఫ్లయింగ్ జోన్గా ప్రకటించండి : : కేంద్రమంత్రికి తితిదే ఛైర్మన్ లేఖ



తిరుమల: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడికి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. తిరుమల క్షేత్రాన్ని నో ఫ్లయింగ్ జోన్గా ప్రకటించాలని కోరారు. ఆగమశాస్త్రం, ఆలయ పవిత్రత, భద్రతతో పాటు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ప్రకటన చేయాలని అభ్యర్థించారు. తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలు.. ముఖ్యంగా హెలికాప్టర్లు, ఇతర వైమానిక కదలికలతో ఆలయం చుట్టూ ఉన్న పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతోంది. తిరుమల సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి నో-ఫ్లైజోన్ ప్రకటన ముఖ్యమైన అడుగు అవుతుంది అని తితిదే ఛైర్మన్ పేర్కొన్నారు. ఈ లేఖపై కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు సానుకూలంగా స్పందించారు.

# తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు..

**పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు సస్పెండ్**
**ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కుల గణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5 న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12 వ తేది లోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కుల గణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు

# పర్యావరణ పరిరక్షణ


**డాక్టర్ సిహెచ్ భద్ర పిలుపు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ సంస్థ సహాయ కార్యదర్శి ఏ. రాజేష్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాదులోని బోరబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పర్యావరణ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర గారు మాట్లాడుతూ కాలుష్యం నుంచి మానవ సమాజం ఇప్పటికైనా కళ్లు తెరవాలి ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు దేశానికి సేవ చేయాలన్న దైవానికి దగ్గర అవ్వాలన్న పర్యావరణ పరిరక్షణతోనే సాధ్యమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి గా పాల్గొన్న ప్రపంచ పర్యావరణ కార్యవర్గ సభ్యులు టాక్స్ ఫైలింగ్ ఇండియా కంపెనీ సీఈవో శ్రీనివాస్ చెల్లూరి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఆవిర్భావం నుంచి ఈ రోజు వరకు కూడా లక్షలాది మంది విద్యార్థులను ఉపాధ్యాయులను సేవ్ నేచర్ సేవ్ అవర్ ఫీచర్ పేరు మీద ప్లాస్టిక్ వాడొద్దు గుడ్డ సంచలేముద్దు అన్న నినాదంతో ప్లాస్టిక్ దాని అనర్థాల మీద వందలాది అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు తేజ, బన్నీ యాదవ్ ,మీనాక్షి గారు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో చెక్కకోన ఎనిమిది మంది సిబ్బంది చనిపోయారు

- **మంత్రి జూపల్లి కృష్ణారావు.**


అచ్చంపేట మేజర్ న్యూస్ : అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట పరిధిలోగల ఎస్ ఎల్‌బిసి టన్నెల్‌లో చెక్కుకున్న ఎనిమిది మంది సిబ్బంది చనిపోయినట్లేనని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద శనివారం రెస్క్యూటీంతో చర్చలు జరిపిన అనంతరం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గత ఎనిమిది రోజులుగా 12 రిస్క్ టీం బృందాలతో గాలింపు సహాయక చర్యలు చేపట్టడం జరిగిందని ఆధునిక టెక్నాలజీతో సర్చింగ్ చేయగా ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించమని అన్నారు. నూటికి 99 శాతం ఇది నిజమని అన్నారు. నాలుగు ఫీట్ల లోతు బురదలో మృతదేహాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. మిగతా నాలుగు మృతదేహాలు యంత్రం కింద ఉన్నట్లు గుర్తించారుని, రేపటిలోగా యంత్రంతో కాకుండా నాలుగు మృతదేహాలను మనుషులతో రెస్కి టీం తో వెలికి తీస్తామన్నారు 24 గంటల్లో నాలుగు మృతదేహాలను బయటకు తీస్తామని మిగిలిన నాలుగు మృతదేహాలను 450 నుండి 550 టన్నుల బరువు ఉన్న మిషన్ ను విడిబాగాలుగా కటింగ్ చేసిన అనంతరం వెలికి తీసేందుకు రిస్క్ బృందాలు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ప్రమాదంలో కనిపించకుండా పోయిన వారిని కనిపెట్టేందుకు ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా పని చేశామని మంత్రి స్పష్టం చేశారు.



అనంతరం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి ప్రమాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందన్నారు. బిజెపి నాయకులు అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలు మానే నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలని, బాధ్యత కుటుంబాలకు అండగా నిలవాలని స్పష్టం చేశారు.

# ఏప్రిల్, మే నెలల్లో 44-46 డిగ్రీల ఉష్ణోగ్రతలు

**మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత సాధారణం కంటే అధికం - హైదరాబాద్ వాతావరణ కేంద్రం**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత సాధారణం కంటే అధికంగా ఉంటుందని.. వడగాలులు కూడా తీవ్రంగా ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఏప్రిల్, మే నెల వచ్చేసరికి 44 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 1901 నుంచి 2025 వరకు సరాసరి సగటు తీసుకుంటే ఈ ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ప్రధానంగా దక్షిణ, మధ్య తెలంగాణతో పాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వెల్లడించింది. దక్షిణ, ఉత్తర తెలంగాణలో రాత్రి పూట ఉష్ణోగ్రతలు సైతం సాధారణం కంటే రెండు డిగ్రీలు పెరిగే సూచనలున్నాయని తెలిపింది. 125 సంవత్సరాల సరాసరి సగటు తీసుకుంటే గాలిలో తేమ చాలా తగ్గిందని పేర్కొంది

# మహిళా దినోత్సవం రోజు మరిన్ని పథకాలు

**ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క సమీక్ష**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఆర్థిక రంగంలో తెలంగాణ గ్రామీణ మహిళలు సాధించిన విజయాలను ప్రపంచానికి చాటాలని సూచించారు. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో మహిళా దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్న నేపథ్యంలో, మంత్రి సీతక్క అధికారులతో సచివాలయంలో శనివారం నాడు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద, మహిళా కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బంద్రు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్ పర్సన్ వెన్నెలా గద్దర్, తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఛైర్పర్సన్ అలేఖ్య వుంజాల,పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ బీ. షఫీ ఉల్లా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ హాజరైన సమావేశంలో..మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ, మహిళా సాధికారత కోసం కొత్తగా తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చించారు. మహిళా సాధికారతకు , ఆర్థిక స్వావలంబనకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్న నేపథ్యంలో దాన్ని హైలెట్ చేసే విధంగా మహిళా దినోత్సవ వేదికగా కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. లక్ష మంది మహిళలతో తలపెట్టిన సభకు.. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా, డిప్యూటి సీఎం, ఇతర మంత్రులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో పలు కొత్త పథకాలను ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అందులో ముఖ్యంగా ప్రతి జిల్లాల్లో మహిళా సంఘాలచే ఏర్పాటు కాబోయే సోలార్ విద్యుత్ ప్లాంట్లకు సీఎం వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. మొత్తం 32 జిల్లాల్లో జిల్లాకు 2 మేగా వాట్ల




చొప్పున మొత్తం 64 మేగా వాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించనున్నారు.

మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయి. మొదటి విడతలో 50 ఆర్టీసీ అద్దె బస్సులకు పచ్చా జెండా ఊపి సీఎం చేతుల మీదుగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నారాయణపేట జిల్లాల్లో మహిళా సంఘాలు ప్రారంభించిన పెట్రోల్ బంక్ తరహాలోనే మిగిలిన 31 జిల్లాల్లోనూ పెట్రోల్ బంకులు ప్రారంభించేలా బీ పీ ఎల్, హెచ్ పీ సీ ఎల్ , ఐఓసీఎల్ వంటి అయిల్ కంపెనీతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది.

# బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ గూండాల దాడి దుర్మార్గం

**మాజీ మంత్రి హరీష్ రావు**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఏడాది కిందటి వరకు శాంతియుతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హింస, నేరాలు పెరిగిపోతున్నాయ్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హ్రీశ్‌రావు పేర్కొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో తాజాగా బీఆర్ఎస్ కేడ్రపై జరిగిన దాడే దీనికి నిదర్శనమ్ని ఆయ్న చెప్పారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను ఉసిగొల్పుతూ నిజంగానే మార్పు తెచ్చారు. కాంగ్రెస్ మార్క్ ఎమర్జెన్సీని ఆ పార్టీ కొల్లాపూర్‌లో అమలు చేయిస్తోంది. సాతాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడి జరిగి ఒక రోజు గడవక ముందే నార్యానాయక్ తండాలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు గర్హనీయం అని హ్రీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల దాడులు పెరిగిపోతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతిపార్టీకి ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం. బీఆర్ఎస్ ఈ పనులు చేస్తుంటే కాంగ్రెస్‌కు జీర్ణం కావడం లేదు. తమ వైఫల్యాలు ప్రజలకు తెలిస్తాయని భయపడుతూ దాడులుకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ.



ఇలాంటి ఎన్నో అణచివేతలను ఎదుర్కొని నిలిచింది. దాడులకు, కేసులకు మా కార్యకర్తలు భయపడరు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకుని తమ కర్తవ్యం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను అని హ్రీశ్‌రావు తెలిపారు

# రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

**అబద్ధాలు చెపుతే.. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదు - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అబద్ధాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్‌ఆర్‌ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది.



ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి బీజేపీ పై ఆరోపణలు చేస్తున్నారు అని కిషన్‌రెడ్డి విమర్శించారు

# రుషికొండపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి: అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ను తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఏపీ పర్యాటక రంగానికి అంతర్జాతీయ పెట్టుబడులు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే హైదరాబాద్, చెన్నై, బెంగుళూరులలో టూరిజం ఇన్వెస్టర్ సమ్మిట్లు నిర్వహిస్తామని మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా, నూతన పర్యాటక పాలసీ, పీపీపీ విధానాలు ఊతమిస్తోన్నాయని వివరించారు. రుషికొండ ప్యాలెస్పై ఏప్రిల్, మేలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. రుషికొండ ప్యాలెస్ను జగన్ ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం కడితే తాము రాష్ట్ర ప్రయోజనాల కోసం వినియోగిస్తామని స్పష్టం చేశారు. సుస్థిర, బాధ్యతాయుత, సమగ్ర, పర్యావరణహిత పర్యాటక విధానాలతో ఏపీకి అంతర్జాతీయ పర్యాటక పెట్టుబడుల ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు. పర్యాటక పెట్టుబడుల కోసం మంత్రి కందుల దుర్గేష్ జర్మనీలో పర్యటించనున్నారు. మార్చి 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు జర్మనీలో జరిగే ఐటీబీ బెర్లిన్ -2025 సదస్సుకు హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రి దుర్గేష్ ఓ ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీ సమావేశాలున్నప్పటికీ కూడా అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర ప్రత్యేకతను వివరించమని ప్రోత్సహించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం



పవన్ కల్యాణ్లకు మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... జర్మనీలోని బెర్లిన్ ఎక్స్ పో సెంటర్ సిటీ వేదికగా ఇన్వెస్టర్లకు ఏపీకి రావాలని ఆహ్వానం పలుకుతామని చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద పర్యాటక వాణిజ్య ప్రదర్శన ఇంటర్నేషనల్ టూరిజం బోర్స్ బెర్లిన్లో పర్యాటక మంత్రిగా తాను, ఎండీ ఆమ్రపాలి పాల్గొని బెర్లిన్ వేదికపై రాష్ట్ర ప్రత్యేకతలు తెలిపి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తామని వెల్లడించారు. అడ్వెంచర్, కల్చర్, లగ్జరీ, మెడికల్, హెల్త్, ఎంఐసీఈ, టెక్నాలజీ, లగ్జరీ ట్రావెల్, టూరిజం సెక్టార్లో ఉపాధి అవకాశాల కల్పన, ప్రపంచ గమ్యస్థానంగా స్థానిక ప్రాంతాలను ఎలా తీర్చిదిద్దాలి వంటి అంశాలకు మార్గదర్శకత్వంగా ఐటీబీ బెర్లిన్ నిలవనుందని చెప్పుకొచ్చారు. భారీ స్థాయిలో పర్యాటక పెట్టుబడులు రాబట్టడం ద్వారా రాష్ట్ర యువతకు ఉపాధి కల్పిస్తామని అన్నారు. పర్యాటకానికి సాంకేతిక అనుసంధానం చేస్తామన్నారు. ఏపీ అభివృద్ధి గురించి వివరించేలా జర్మనీలో వరుస సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. 30 మందికి పైగా పెట్టుబడిదారులతో ప్రత్యేక సమావేశం ఉంటుందని చెప్పారు. వరల్డ్ మీడియాతో నిర్వహించే పత్రికా సమావేశంలో ప్రసంగించి తద్వారా అంతర్జాతీయంగా ఏపీ పర్యాటక రంగం గురించి తెలిసేలా చేస్తానని మంత్రి దుర్గేష్ అన్నారు. ఐటీబీ బెర్లిన్ వేదికపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పర్యాటక పాలసీ 2024-29 పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా, పీపీపీ విధానం, పర్యాటక రంగంలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులకు కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలను వివరించి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తానని వెల్లడించారు.

రాష్ట్రంలో త్వరలోనే బీచ్లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కాకినాడ, సూర్యలంక, మైపాడ్ , మచిలీపట్నం బీచ్లకు బ్లూఫాగ్ సర్టిఫికెట్ల కోసం కృషి చేస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ పర్యాటకులు ఏపీకి వచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. టూరిజంతో పాటు ట్రావెల్ రంగం అభివృద్ధి కూడా ముఖ్యమన్నారు. ఎయిర్ పోర్ట్ల సంఖ్య పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

నేటి డిజిటల్ యువతలో ప్రాధాన్యాలు మారిపోతున్నాయి. పుస్తక పఠనాసక్తి తగ్గి స్మార్ట్‌ఫోన్ ముఖ పుస్తకం లేదా ఫేస్ బుక్ చదవడం పెరుగుతోంది. మైదానాల్లో ఆడడం మానేసి వీడియో గేమ్స్ ఆడడం ఫేషన్ అయిపోయింది. ఇంటర్నెట్‌లో మునిగి బయటి ప్రపంచాన్ని మరిపోతున్నారు. కుటుంబ సభ్యులతో మాటలు మానేసి సెల్ ఫోన్‌లతో ఒంటరి సంసారాలు చేస్తున్నారు. మానవ సంబంధాలు మరిచి ఆన్‌లైన్ బంధాలు పెనవేసుకుంటున్నాయి. డిజిటల్ ప్రవాహంలో వ్యక్తిత్వ వికాసం కొట్టుకుపోతున్నది. సామాజిక అవగాహన సన్నబడుతున్నది. భావోద్వేగాల సమతుల్యత మరిచి మానసిక రోగులుగా మారుతున్నారు. విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం విద్యా వ్యవస్థలో కూడా అవసరమైన తగు మార్పులు చేయడంలో కొంత అలసత్వం కనబడుతున్నది. సమీప బంధువులు ఎవరో కూడా నేటి పిల్లలకు తెలియడం లేదు. తల్లిదండ్రులు తమ పిల్లల పరిపూర్ణ వ్యక్తిత్వ, నైపుణ్య వికాసానికి చేయవలసిన కృషిని చేయడం లేదు. మార్కులు, ర్యాంకులే వారికి ప్రాధాన్యం అయిపోతున్నాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో

## యువతలో కొరవడిన సామాజిక భావోద్వేగ అభ్యాసం

నేటి పిల్లల్లో సామాజిక భావోద్వేగ అభ్యాసాలు లేదా సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ పెంపొందించేందుకు సత్వరమే తగు ప్రయత్నాలు వడి వడిగా జరగాలి.

నేటి పిల్లలు, యువతలో భావోద్వేగాలని నియంత్రించడం, మానవ సంబంధాలను పెంచుకోవడం, ఇంటర్‌పర్సనల్ స్కిల్స్ పెంచుకోవడం, సామాజిక చైతన్యం కలిగి ఉండడం లాంటి అంశాలను నేర్పడాన్ని సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ లేదా సామాజిక భావోద్వేగ అభ్యాసం అని పిలుస్తున్నాం. సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ ద్వారా విద్యార్థుల్లో ఎమోషనల్ ఇంటెలిజెన్స్, మానసిక స్థిరత్వం, ప్రతికూలతలను తట్టుకునే సామర్థ్యం, మెరుగైన జీవన విధానం, క్షేమంగా ఉండడం, స్వయం అవగాహన, స్వయం నియంత్రణ లాంటి సుగుణాలు అలవడి జీవితంలో ఎదగడానికి నిచ్చెనలుగా పని చేస్తాయి. సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ ద్వారా భాధ్యతాయుతంగా నిర్ణయాలు తీసుకోవడం, మానవ సంబంధాల నైపుణ్యాలు, సహానుభూతి సుగుణం, ఆశావహ దృక్పథం, విద్యలో మెరుగైన ఫలితాలు, మానసిక ఆరోగ్యం, నేర్చుకోవాలనే తపన, సామాజిక స్పృహ, సంతృప్తికరమైన జీవనం లాంటివి కూడా కలుగుతాయి.

సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ లేదా సామాజిక భావోద్వేగ అభ్యాసంతో విద్యార్థుల్లో పలు సకారాత్మక, అత్యవసర నైపుణ్యాలు పెరగడం వల్ల వారి భవిష్యత్తు మరింత ఉన్నతంగా, ఆదర్శప్రాయంగా నిలుస్తుందని తెలుసుకోవాలి. ఏదైనా సాధ్యమే అనే ఆత్మవిశ్వాసం, విజయం సాధించాలనే పట్టుదల, జవాబుదారీతనం, కృతజ్ఞతాభావం, ఇతరులకు సహాయం చేయడం లాంటి సద్గుణాలు సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ ద్వారా ఒనగూరుతాయని గమనించి విద్యాలయాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలని కోరుకుందాం.

## గంగానదిలో మలమూత్రాల కాలుష్యం

ప్రభుత్వాలు, పరిశోధనాకేంద్రాల నివేదికలను పరిగణలోకి తీసుకోవాలి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన నివేదిక ప్రకారం, కుంభమేళా సమయంలో గంగానదిలో నీటి నాణ్యత తీవ్రంగా పడిపోయింది. నీటిలో ఫీకల్ కొలిఫామ్ బ్యాక్టీరియా అనుమతించదగ్గ పరిమితిని మించిపోయి, స్నానం చేయడానికి కూడా అనుపయోగంగా మారిందని నిపుణులు హెచ్చరించారు. అయితే, యూపీ ముఖ్యమంత్రి మాత్రం ఈ విజ్ఞానపూర్వక హెచ్చరికలను వ్యర్థంగా కొట్టిపారేయడమే కాకుండా, ఆ నీరు తాగడానికి కూడా పనికొస్తుందని ప్రకటించడం ఆయన అవివేకానికి ,అహంకారానికి నిదర్శనం.

గంగానదికి కుంభమేళా వల్ల కలిగిన నష్టం 60 కోట్ల మంది స్నానం చేయడం వల్ల నది మలమూత్రాలతో తీవ్రంగా కాలుష్యం చెందినట్లు పరిశోధనలు వెల్లడించాయి. పుష్కరాల సందర్భంగా, గంగానది మొత్తం సముద్రంలో కలిసే వరకు కలుషితమవుతుంది. కుంభమేళా జరిగే ప్రదేశం చుట్టూ 200 కిలోమీటర్ల దూరం వరకు నీరు, గాలి, భూమి మొత్తం మలమూత్రాలతో కలుషితం అవుతోంది.

ఇది సామాన్యంగా ఆలోచించే ఎవరైనా అర్థం చేసుకునే విషయం. అయితే, యూపీ ముఖ్యమంత్రి ఈ విషయాన్ని పట్టించుకోకుండా, శాస్త్రవేత్తలను 'పందులు' అని అభివర్ణించడం ఆయన అసహనం, అవివేకానికి నిదర్శనం. మతపరమైన కార్యక్రమాలకు ప్రభుత్వ ప్రమేయం ఏమిటి?


పుష్కరాలలోమునిగితె పుణ్యమని ఎవరుచెప్పాలి ? మతస్తులు లేక ఆ్రటస్టువారు ప్రచారం చేసుకుంటారు. ముఖ్యమంత్రులకు,ప్రధానులకుఏమిపని ? అలాచెప్పటం రాజ్యాంగవిరుద్ధం. పుష్కరాల్లో మునిగితే పాప విమోచనం కాదు, అంటురోగాలే వస్తాయి అని హేతువాద సంఘం ఎన్నో ఏళ్లుగా చెబుతోంది. ఇదే విధంగా, పండిట్ రవిశంకర్ యమునానదిని నాశనం చేసినందుకు పర్యావరణ పరిరక్షణ సంస్థ రూ. 100 కోట్లు జరిమానా విధించింది. కానీ ఇప్పటికీ ఆయన ఆ జరిమానాను చెల్లించలేదు. ప్రభుత్వం కూడా ఆయనపై ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇలానే, యూపీ ముఖ్యమంత్రి గంగానది మలమూత్రాలతో కలుషితమయ్యేలా ప్రోత్సహించడంపై కేంద్ర ప్రభుత్వం, న్యాయవ్యవస్థ సీరియస్‌గా స్పందించాలి.

హేతువాద సంఘం డిమాండ్లు

1. యూపీ ముఖ్యమంత్రి వాదనను తప్పుబట్టి, శాస్త్రవేత్తల నివేదికల ప్రకారం చర్యలు తీసుకోవాలి.
2. గంగానది కాలుష్యానికి కారణమైన యూపీ ప్రభుత్వంపై చర్యలుతీసుకొవాలి ,జరిమానా విధించాలి.
3. మతపరమైన కార్యక్రమాలకు ప్రభుత్వ బహిరంగ మద్దతును నిలిపివేయాలి.
4. కేంద్ర న్యాయవ్యవస్థ యూపీ ముఖ్యమంత్రిని పదవి నుంచి తొలగించాలి.

ప్రజలు మతపరమైన మిధ్యకల్పనల వల్ల తమ ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టుకోవద్దు. మతపరమైన విశ్వాసాల పేరుతో ప్రజలను మోసగించడం కాకుండా, శాస్త్రీయంగా ఆలోచించే సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి.

**నార్నెవెంకటసుబ్బయ్య**
**9290617819**



## బాధితుల దీర్ఘ పోరాటానికి గెలుపు

■ ఎట్టకేలకు సిక్కుల ఊచ కొత్త కేసులో సజ్జన్ కుమార్ కు జీవిత ఖైదు ■ హత్య,కుట్ర, విధ్వంసక చర్యలు,అల్లర్లను ప్రేరేపించడం ఎన్నో ఆరోపణలు ■ 400 మందిని దోషులుగా కోర్టులు గుర్తించడం గమనార్హం ■ బాధితుల పక్షాన నిలచిన భారతదేశ న్యాయ వ్యవస్థ ■ తీర్పులు ఆలస్యంగా రావడం సమస్య అయినా చివరికి న్యాయం దక్కింది

**తేజస్వి**
**హైదరాబాద్**

అనేక దశాబ్దాల నుండి అనేక ప్రలోభాల వల్ల ఎటూ తేలకుండా, దోషులకు సరైన శిక్ష ఖరారు కాకుండా ఉన్న సిక్కుల ఊచ కొత్త కేసులో ఎట్టకేలకు సజ్జన్ కుమార్ కు జీవిత ఖైదు శిక్ష విధించడం బాధితుల దీర్ఘ పోరాటానికి ఒక రకమైన గెలుపుగా నిలిచింది. భారతదేశ న్యాయవ్యవస్థ అనేక కేసులను పరిష్కరించి, ప్రజలకు న్యాయం అందించడానికి పనిచేస్తూ వస్తోంది. న్యాయవ్యవస్థలో తీర్పులు ఆలస్యంగా రావడం వంటి సమస్యలు ఉన్నప్పటికీ, చివరికి న్యాయం సిద్ధిస్తుందనే నమ్మకం జనంలో ఉంది. ఈ సందర్భంలో, 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లలో ప్రధాన ఆరోపణకు గురైన కాంగ్రెస్ నాయకుడు సజ్జన్ కుమార్ కేసు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. దీని ద్వారా భారతదేశ న్యాయ వ్యవస్థ ఎంతటి సంకల్పంతో ముందుకెళ్తుందో స్పష్టమైంది.

సజ్జన్ కుమార్ కేసు భారతదేశ రాజకీయ, న్యాయ వ్యవస్థ, సామాజిక న్యాయం రంగాల్లో ఒక ముఖ్యమైన అధ్యాయంగా నిలిచింది. 1984లో ఇందిరా గాంధీ హత్య అనంతరం దేశవ్యాప్తంగా చోటు చేసు కున్న సిక్కు వ్యతిరేక అల్లర్లలో వేలాది మంది సిక్కులు హత్యకు గురయ్యారు. ఈ అల్లర్లలో ముఖ్యంగా ఢిల్లీ, ఉత్తర భారతంలోని పలు ప్రాంతాల్లో అల్లర్లు తీవ్రరూపం దాల్చాయి. ఇందులో కొన్ని హత్యాకాండలకు నేతృత్వం వహించిన రాజకీయ నాయకులలో సజ్జన్ కుమార్ పేరు ప్రముఖంగా మారింది.

1984 అక్టోబర్ 31న భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ తన సొంత భద్రతా సిబ్బందిలోని ఇద్దరు సిక్కు రక్షకుల చేత హత్య చేయబడారు. ఈ సంఘటన అనంతరం, దేశవ్యాప్తంగా సిక్కు సముదాయంపై విస్తృత స్థాయిలో దాడులు జరిగాయి. ఇందుకు ప్రధాన కారణం ఆ సమయంలో ఉన్న రాజకీయం, ప్రజల్లో కోపం మరియు అప్పటి ప్రభుత్వ మౌనం. ముఖ్యంగా ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో సిక్కులపై తీవ్రమైన అల్లర్లు చోటుచేసుకున్నాయి. ఈ అల్లర్లలో 3000కు పైగా సిక్కులు ప్రాణాలు కోల్పోయారు. ఈ హింసాత్మక ఘటనల్లో కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం కలిగి ఉన్నారని ఆరోపణలు వచ్చాయి.

ఈ అల్లర్లలో ప్రముఖ రాజకీయ నాయకుడు సజ్జన్ కుమార్ ముఖ్య పాత్ర పోషించాడని ఆరోపణలు వచ్చాయి. అతను ప్రజలను రెచ్చగొట్టాడని, ఆజాద్ మార్కెట్, సుల్తాన్పురి, మంగోల్పురి లాంటి ప్రాంతాల్లో సిక్కులను లక్ష్యంగా చేసుకున్న హత్యాకాండలకు నేతృత్వం వహించాడని బాధిత కుటుంబాలు ఆరోపించాయి. ఇందులో భాగంగా నవంబర్ 1న ఢిల్లీలో తండ్రీ కొడుకులైన జశ్వంత్ సింగ్, తరుణ్దీప్ సింగ్ ఇంటిపై పలువురు మూకుమ్మడి దాడికి పాల్పడ్డారు. ఇల్లును లూటీ చేశారు. ఆపై ఇంటికి నిప్పుపెట్టారు. ఈ ఘటనలో ఇంట్లోని తండ్రీకొడుకులు సజీవదహనమయ్యారు. జశ్వత్సింగ్ భార్య ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదైంది. ఆయనపై ముఖ్యంగా హత్య,కుట్ర, విధ్వంసక చర్యలు,అల్లర్లను ప్రేరేపించడం, నిర్దోషులను లక్ష్యంగా చేసుకోవడం వంటి అభియోగాలు మోపబడ్డాయి. కానీ, రాజకీయ ప్రభావం కారణంగా దశాబ్దాల పాటు న్యాయం ఆలస్యం అయ్యింది. ఈ కేసును తొలుత 1984లోనే నమోదు చేశారు. కానీ రాజకీయ ఒత్తిళ్ల కారణంగా దర్యాప్తులో ప్రగతి లేకుండా పోయింది. 2005లో నానావతి కమిషన్ ఈ కేసును పునః పరిశీలనకు స్వీకరించడంతో దర్యాప్తు మళ్లీ ప్రారంభమైంది. 2018లో ఢిల్లీ హైకోర్టు తన తీర్పులో సజ్జన్ కుమార్ను దోషిగా ప్రకటించి జీవిత ఖైదు విధించింది. 2013 లో సజ్జన్ కుమార్పై నేరపూరిత చర్యలకు సంబంధించి నిర్దోషిగా తీర్పు వెలువడింది. 2018 లో ఢిల్లీ హైకోర్టు, 2013లోని తీర్పును కొట్టివేసి, ఆయన్ని దోషిగా ప్రకటించి జీవితఖైదు విధించింది. 2023 లో సుప్రీంకోర్టు ఆయన బెయిల్ అభ్యర్థనను తిరస్కరించింది.

తాజాగా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. జశ్వంత్ ఇంటిపై దారుణానికి పాల్పడిన అల్లరి మూకలో సజ్జన్ కుమార్ కేవలం ఒక సభ్యుడిగా మాత్రమే ఉండలేదని, ఆ మూకకు అతను నాయకత్వం వహించాడని తీర్పు సందర్భంగా జస్టిస్ కావేరీ బవేజా వ్యాఖ్యానించారు. అతడు చేసిన నేరానికి గరిష్ఠ శిక్ష అయిన మరణదండన విధించాలని, కానీ తీహార్ జైల్లో అతని సత్ప్రవర్తనను పరిగణలోకి తీసుకుని కనిష్ఠ శిక్ష అయిన జీవిత ఖైదు విధిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 2,733 మంది మరణించగా 587 కేసులు నమోదయ్యాయి. నిందితుల ఆచూకీ దొరకకపోవడంతో 240 కేసులను మూసివేశారు. 250 కేసుల్లో నిందితులను నిర్దోషులుగా విడుదల చేశారు. 400 మందిని దోషులుగా కోర్టులు గుర్తించాయి. హత్యానేరం చేసినట్టు 50 మందిని శిక్షించగా వారిలో సజ్జన్ కుమార్ ఒకరు కావడం గమనార్హం.

భారతదేశ న్యాయ వ్యవస్థలో ఈ తీర్పు ఎంతో ముఖ్యమైనది. ఈ కేసు ప్రారంభం నుంచి రాజకీయంగా ఎంతో ఒత్తిడి, జాప్యం ఎదురైంది. కానీ, చివరికి న్యాయవ్యవస్థ తన ధర్మాన్ని నిలబెట్టుకుంది. ఈ కేసులో 200కి పైగా సాక్ష్యాలు, పాత ఆధారాలు, బాధితుల వాంగ్మూలాలు కీలకంగా నిలిచాయి. భారతదేశ న్యాయవ్యవస్థ ఎంత ఆలస్యమైనా, నిర్దోషులకు న్యాయం చేసేలా పనిచేస్తుందన్న నమ్మకం కల్పించడంలో ఇది కీలకం. న్యాయవ్యవస్థ సమాజంలోని అన్ని వర్గాలకు సమానమైన హక్కులు కల్పించాలనే నిబద్ధతను ఈ తీర్పు ద్వారా నిరూపించింది. రాజకీయ నేతలకైనా, సాధారణ పౌరులకైనా ఒకే న్యాయ ప్రమాణాలు ఉండాలన్న సందేశాన్ని ఈ కేసు అందించింది. ఈ తీర్పు గుజరాత్ అల్లర్లు (2002), ముజఫర్నగర్ అల్లర్లు (2013) వంటి కేసులకు కూడా మార్గదర్శకంగా నిలిచింది. భవిష్యత్తులో అల్లర్ల బాధితులు న్యాయం కోరడానికి ఈ తీర్పు చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ఈ తీర్పు ద్వారా భారతదేశ ప్రజలకు "న్యాయం ఆలస్యమైనా చివరికి లభిస్తుంది" అనే సంకేతం వెళ్లింది. ఇది భారతదేశ న్యాయ వ్యవస్థలో నమ్మకాన్ని పెంచేలా మారింది. అటు రాజకీయ నేతలకూ, ఇటు ప్రజానీకానికీ ఇదొక గుణపాఠంగా మారింది. ఈ తీర్పు జెనోసైడ్ అండ్ హ్యూమన్ రైట్స్ వాచ్ లాంటి అంతర్జాతీయ సంస్థలచే ప్రశంసలు అందుకుంది. ఇతర దేశాల్లో జరిగిన సామూహిక అల్లర్ల విచారణలకు ఇది ఒక ఉదాహరణగా నిలిచింది. సజ్జన్ కుమార్ కేసు భారతదేశ న్యాయవ్యవస్థ ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో తెలియజేసిన ఘట్టం. ఇది పొలిటికల్ ఇన్ఫ్లుయెన్స్ ఉన్న వ్యక్తులకూ న్యాయం తప్పదన్న బలమైన సందేశాన్ని ఇచ్చింది. ఈ తీర్పు ఇతర న్యాయ కేసులకు ఆదర్శంగా నిలిచేలా, భవిష్యత్తులో ఇలాంటి నేరాలను అరికట్టేలా సహాయపడుతుంది. తద్వారా, భారతదేశ ప్రజలకు, బాధితులకు, న్యాయ వ్యవస్థలో మరింత నమ్మకాన్ని పెంచేలా మారింది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## మళ్లీ ప్రగతి పట్టాలపై భాగ్యాంధ్ర..

■ ప్రభుత్వంలో తగ్గిన దుబారా, పెరుతున్న ఆదాయం ■ జగన్ జమానాలో ఆర్థిక విధ్వంసం అంతా ఇంతా కాదు ■ అసమర్థత, అవినీతి తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐదేళ్లపాటు అధోగతి ■ గత ప్రభుత్వ మద్యం విధానంతో వ్యక్తుల జేబుల్లోకి వెళ్లిందే ఎక్కువ ■ నేడు సాంకేతిక పరిజ్ఞానం జోడించడంతో మెరుగైన ఫలితాలు

**సి రామచంద్రయ్య**
**శాసనమండలి సభ్యుడు**
**ఆంధ్రప్రదేశ్ శాసనమండలి**

జగన్ ప్రభుత్వ జమానాలో చతికిల పడిన కీలకరంగాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కాయకల్ప చికిత్స సత్ఫలితాలు అందిస్తుండటం ఓ శుభ సూచకం. ఇందుకు ఉదాహరణ ప్రభుత్వంలో తగ్గిన దుబారా, క్రమంగా పెరుతున్న రాష్ట్ర ఆదాయం. రాష్ట్ర ఖజానాకు ఆదాయం సమకూర్చే రంగాల్లో ఒకటైన వాణిజ్య శాఖ 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 41,420 కోట్ల రాబడిని ఆర్జించింది. ఈ ఆర్థిక సంవత్సరం 10 నెలల్లోనే వాణిజ్య శాఖ వసూళ్లు రూ. 41,382 కోట్లు చేరాయి. మరో 2 నెలల కాలంలో మరో రూ. 8,000 కోట్లు పైబడి రాబడి వస్తుందని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రజలపై అదనపు భారం మోపకుండానే సంప్రదాయ విధానాలలో మార్పులు తెచ్చి వినూత్న విధానాలకు తోడుగా సాంకేతిక పరిజ్ఞానం జోడించడంతో మెరుగైన ఫలితాలు అందినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన సమీక్షా సమావేశంలో సంబంధిత అధికారులు తెలియజెప్పడం గమనార్హం. పరిపాలనలో మార్పు చోటుచేసుకోగానే అధికారుల పనితీరు సైతం మెరుగైంది. చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేస్తున్నారనడానికి ఇదొక ఉదాహరణ.

వాణిజ్యశాఖతోపాటు జీఎస్టీ, వ్యాట్ వసూళ్లల్లో కూడా అధికారులు సమర్థవంతంగా పనిచేస్తూ లోపాలను సరిచేస్తుండటంతో ఈ రంగాల్లో కూడా ఆదాయం పెరుగుతోంది. ఇక, మద్యం అమ్మకాల ద్వారా జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఖజానాకు జమ అయిన మొత్తం కంటే కొందరి వ్యక్తుల జేబుల్లోకి వెళ్లిందే ఎక్కువ కావడంతో.. రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ శాఖపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పారదర్శకత విధానాలు అనుసరించిన కారణంగానూ, మద్యం అమ్మకాలను విధిగా డిజిటల్ చెల్లింపుల ద్వారా చేయడం వల్ల రాష్ట్రానికి సమకూరే ఆదాయం. గణనీయంగా పెరగనుంది. అదేవిధంగా, మైనింగ్ రంగం ద్వారా గతంలో కంటే అధిక మొత్తం ఆదాయం లభించే అవకాశం ఏర్పడింది. సాధారణంగా.. ఏ ప్రభుత్వమైనా ప్రజల నుంచి వసూలు చేసే ప్రతి రూపాయి ప్రభుత్వ ఖజానాకు జమ అయ్యే విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటుంది. కానీ, గత ప్రభుత్వం ఇష్టానుసారం వ్యవహరించడంతో ప్రభుత్వ ఖజానాకు జమకావాల్సిన వేల కోట్ల రూపాయలు కొంత మంది వ్యక్తుల జేబుల్లోకి మళ్లాయన్నది బహిరంగ రహస్యమే.

లి జగన్ పాలనలో విధ్వంసం అన్నది ప్రజావేదిక కూల్చివేతతో మొదలైనప్పటికీ.. ఆర్థిక విధ్వంసం అనేక రూపాల్లో.. కొన్ని కనపడేవిధంగా, కొన్ని కనబడని విధంగా జరిగింది. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టును ముందుకు సాగకుండా నిలిపి వేయడంబీ 3 రాజధానుల పేరుతో అమరావతి నగరాన్ని పాడు పెట్టడంబీ రాష్ట్రంలో రోడ్లకు పడిన గుంతలు సైతం పూడ్చకపోవడం, అమరరాజా బ్యాటరీస్ వంటి ప్రతిష్ఠాత్మక పరిశ్రమల్ని రాష్ట్రం నుంచి వెళ్లగొట్టడంబీ పెట్టుబడులను ఆకర్షించలేకపోవడం, మ్యాచింగ్ గ్రాంట్ సమకూర్చలేకపోవడంతో 26 కేంద్ర ప్రాయోజిత పథకాలను వదులుకోవడంబీ కేంద్రంతో సన్నిహితంగా మెలిగినప్పటికీ.. రాష్ట్రానికి న్యాయంగా దక్కవలసిన నిధులను కూడా సాధించలేకపోవడంబీ విభజన చట్టం హామీల సాధనలో విఫలం కావడంబీ ల్యాండు, శాండ్, బీచ్ శాండ్, మైనింగ్ వంటి రాష్ట్రానికి పుష్కలంగా ఆదాయాన్ని అందించే సహజ వనరులను కొల్లగొట్టి రాష్ట్ర ఖజానాకు చిల్లు పెట్టడంబీ ఇంకా అనేక అడ్డదారుల్లో విచ్చలవిడిగా దోచుకోవడం మొదలైన కార్యకలాపాలన్నీ ఆర్థిక దోపిడీ, ఆర్థిక విధ్వంసం క్రిందకే వస్తాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడలేక గంజాయి, నాసిరకం మద్యంను విచ్చలవిడిగా అమలు చేసి యువత శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేయడం విధ్వంసానికి పరాకాష్ట.

### ర్యాంకింగ్ రాష్ట్రం అట్టడుగున

లి జగన్ నిర్వాకం, అసమర్థత, అవినీతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు అధోగతి పాల్జేశాయి. నీతి ఆయోగ్ తన 'ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ 2025' నివేదికలో వెల్లడించిన ర్యాంకింగ్లను చూసినట్లయితే.. దేశంలోని అన్ని రాష్ట్రాల ఆరోగ్య స్థితిగతుల పట్టికలో ఆంధ్రప్రదేశ్కు 17వ స్థానం దక్కింది. 100 మార్కుల స్కోరుకు గాను 20.9 మార్కుల స్కోర్ మాత్రమే సాధించినట్లు ఈ నివేదిక వెల్లడించింది. నీతిఆయోగ్ వెల్లడించిన కీలక అంశాల్లో జగన్ జమానాలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితి దిగజారడం ప్రధానమైనది. 2018-19 ఆర్థిక సంవత్సరం నుంచి ఐదేళ్లపాటు క్యాపిటల్ ఎక్స్పెండిచర్ (ఆస్థుల కల్పనకు వినియోగించే ఖర్చు) 60.1 శాతంబీ సాంఘిక సంక్షేమ సేవల ఖర్చులు 84.3 శాతం మేర తగ్గిపోయినట్లు స్పష్టం చేసింది. అంతేకాదు.. రాష్ట్ర సొంత ఆదాయంలో పెరుగుదల 2018-19లో 17.1 శాతంగా ఉంటే, 2023-24 ఆ మొత్తం 9.8 శాతంకు పడిపోయిందని నీతిఆయోగ్ పేర్కొంది. అంటే, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎంతగా ఆర్థిక విధ్వసం జరిగిందో నీతి ఆయోగ్ చెప్పకనే చెప్పినట్లయింది. నిజానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ను ఎవరు పాలించినా.. జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ఇంత తక్కువ ర్యాంకు ఎన్నడూ రాలేదు. ఆ ఘనత జగన్ ఒక్కడికే దక్కుతుంది.

### చంద్రబాబు ముందున్న సవాళ్లు

లి చరిత్ర పునరావృతం అవుతుంది అన్నట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు 1996 నాటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరోసారి ఎదురైనట్లు అయింది. ఆనాడు ఏవిధంగానైతే ప్రభుత్వోద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని గడ్డు పరిస్థితి ఎదుర్కొన్నారో ఇప్పుడు కూడా అదే స్థితి ఎదురైంది. అయితే, ఆనాడు ఆ ఇబ్బందులను ఆయన చాలా వేగంగా అధిగమించగలిగారు. ఇప్పుడు కూడా ఒట్టిపోయిన రాష్ట్ర ఖజానాను కళకళలాడేలా చేయడం ఆయన ముందున్న అతి పెద్ద సవాల్. ధ్వంసమైన వ్యవస్థలను గాడిన పెట్టడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని తన ఆలోచనలకు అనుగుణంగా పని చేయించుకోగలగడం సామాన్యమైన విషయమేమీ కాదు. అయితే, సమస్యలను ఒక్కొక్కొటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న తీరు ఆశావహంగా ఉంది. ఇప్పటికే సామాజిక పెన్షన్ మొత్తాన్ని రూ. 3 వేల నుంచి రూ. 4 వేలు చేయడం, సకాలంలో ప్రభుత్వోద్యోగులకు జీతాలు అందించడం, రోడ్ల గుంతలు పూడ్చడం, గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన బకాయిలను విడతల వారీగా కాంట్రాక్టర్లకు చెల్లించడం, చెత్తపై వేసిన పన్నును తొలగించడంబీ పోలవరం ప్రాజెక్టుకు, రాష్ట్ర రాజధాని అమరావతికి కేంద్రం ద్వారా నిధులు సాధించడం, దాదాపు 4 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతి పాదనలకు ఎంఓయులు కుదుర్చుకోవడం తదితర చర్యలన్నీ పట్టాలు తప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టాలకు ఎక్కించేవే! ఇప్పటికే ఈ 10 నెలల కాలంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి 4.3 శాతం మేర పెరిగి మొత్తం 13 శాతంకు చేరుకుంది.



ఇది సామాన్యమైన విజయం కాదు. అయితే, హామీలను నెరవేర్చే విషయంలో ప్రభుత్వంపై చాలా ఒత్తిడి ఎదురవుతున్న మాట నిజం. వీటిని కూడా దశల వారీగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తగిన ప్రణాళిక రూపొందించారు. 6 కీలక విధానాలు పరిశ్రమలు, ఎంఎస్ఎంఇలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్, క్లీన్ ఎనర్జీ, పర్యాటకం మొదలైన రంగాలలో స్పష్టమైన విధానాలను అనుసరించనున్నారు. అదేవిధంగా 'పి4' (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్టీసిపేషన్) విధానం ద్వారా ప్రతియేటా రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ప్రస్థుతం ఉన్న 13 శాతం నుంచి 15 శాతంకు పెంచాలని నిర్దేశించుకొన్న లక్ష్యం నెరవేరినట్లయితే, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడం కష్టమేమీ కాదు. '2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్' అనేది కేవలం నినాదంగాకాక.. ఒక బలమైన సంకల్పంగా ముందుకు తీసుకెళుతున్నారు. రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు మొదట్నుంచీ తను ఉన్న కాలానికి కంటే ఎంతో ముందుగా ఆలోచన చేస్తారు. 1996 ప్రాంతంలో చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిన కొన్ని ప్రతిపాదనలు, ఆచరణలోకి తెచ్చిన కొన్ని పథకాల్ని చాలా మంది అర్థం చేసుకోలేక అప్పట్లో ఎద్దేవా చేసేవారు. చంద్రబాబు 'ఐటి' జపం చేస్తున్నాడని, కంప్యూటర్లు కూడు పెట్టవని అవహేళన చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి.. పరిపాలనను పరుగుపెట్టిస్తోంటే.. హైటెక్ ముఖ్యమంత్రి అంటూ.. అపహాస్యం చేయాలని చూశారు. 'విజన్-2020' అంటే అదో పనికిరాని పత్రం అని కొట్టి పారేశారు. కానీ, చివరకు జరిగిందేమిటి? రాష్ట్రానికి ఒక దిశ, దశను చంద్రబాబు ఏర్పరిస్తే.. దానిని అంధకారంలోకి నెట్టేశారు. ఇపుడు చంద్రబాబునాయుడు చొరవ, ప్రజల సహకారంతో రాష్ట్రంలో మళ్లీ వెలుగు రేఖలు విచ్చుకోవాలి. దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాల సరసన ఆంధ్రప్రదేశ్ సగర్వంగా నిలబడాలి. దాదాపు పాతికేళ్ల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు చెందిన యువత శాస్త్ర సాంకేతిక నైపుణ్యత సంతరించుకొని చైతన్యవంతమై మెరుగైన అవకాశాలు పొందడం కోసం రాష్ట్రాన్ని వీడి ప్రపంచంలోని వివిధ దేశాలకు వెళ్లారు. నిలదొక్కుకొన్నారు. ఆర్థికంగా స్థిరపడ్డారు. అమెరికాలోనైతే యూదుల మాదిరిగా తెలుగు వారు ఎంటర్ ప్రెన్యూర్స్ అవుతున్నారు. అందరూ గుర్తించే స్థాయిలో ఓ ప్రబల ఆర్థికశక్తిగా తెలుగు కమ్యూనిటీ అవతరించిందనడం అతిశయోక్తి కాదు.

లి ప్రపంచ దేశాల్లోనేకాదు.. స్వరాష్ట్రంలోని ధనికులు సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి పిలుపు మేరకు.. ప్రతి ఒక్క ధనికుడు కనీసం ఓ పేద కుటుంబాన్ని పైకి తేవడానికి నడుం బిగించాలి. నిజానికి, పాతికేళ్ల క్రితం 'జన్మభూమి' స్ఫూర్తిని చాటి పుట్టిన నేలతల్లి రుణం తీర్చుకోవడానికి తమ కష్టార్జితాన్ని ప్రతి ఒక్కరూ వెచ్చించిన తీరు ఓ ఉజ్జ్వల చరిత్ర. అటువంటి చరిత్రను తిరగ రాయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణానికి నడుం బిగించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైతేనే ఆంధ్రప్రదేశ్కు పునర్ వైభవం కలుగుతుంది. ఆర్థికాభివృద్ధి దిశలో ఒడిఒడిగా అడుగులు వేయగలుగుతుంది.

# ఏప్రిల్ 13 నుండి 16 వరకు వైబ్రంట్ బిల్డ్ కాన్ 2025

న్యూఢిల్లీ: నిర్మాణ రంగంలోని సవాళ్లు సమస్యలు, ఆ రంగంలోని భవిష్యత్తు అవకాశాలు తెలిపేలా భారతదేశంలోని ప్రముఖ అంతర్జాతీయ నిర్మాణ సామగ్రి ప్రదర్శన అయిన వైబ్రంట్ బిల్డ్కాన్ 2025 ఏప్రిల్ 13 నుండి 16 వరకు న్యూఢిల్లీలోని యశోభూమి ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్లో జరగనుందని నిర్వాహకులు తెలిపారు.
బాలీవుడ్ ఐకాన్ సునీల్ శెట్టి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండటంతో, ఈ కార్యక్రమం ప్రపంచ నిర్మాణ సామగ్రి రంగంలో భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుందన్నారు. ఇది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మేక్ ఇన్ ఇండియా ఆత్మనిర్భర్ భారత్ చొరవలతో కలిసి, ప్రపంచ తయారీ కేంద్రంగా మారాలనే దేశం యొక్క దార్శనికతను బలోపేతం చేస్తుందన్నారు.
భారతదేశ నిర్మాణ సామగ్రి మార్కెట్ వేగంగా విస్తరిస్తోందని, 2023 నుండి 2027 వరకు 8.5 శాతం అంచనా వేసిన సిఎజిఆర్ తో. వైబ్రంట్ బిల్డ్ కాన్ 2025 300 మందికి పైగా ప్రదర్శనకారులకు ఆతిథ్యం ఇస్తుందన్నారు. 21,000 చదరపు మీటర్ల ఎగ్జిబిషన్ ప్రాంతంలో 150,000 మందికి పైగా దేశీయ సందర్శకులను మరియు 1,500 కి పైగా అంతర్జాతీయ కొనుగోలుదారులను ఆకర్షిస్తుందని చెప్పారు.

VIBRANT BUILDCON
International Exhibition For Building Materials

## ఫిబ్రవరి 2025లో
# టయోటా కిర్లోస్కర్ మోటార్ 13% వృద్ధి



బెంగుళూరు: టయోటా కిర్లోస్కర్ మోటార్ 2025 ఫిబ్రవరి నెలలో 28,414 యూనిట్ల అమ్మకాలను ప్రకటించింది, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 13% పెరుగుదలను సూచిస్తుంది, తద్వారా బలమైన మార్కెట్ ఆమోదం మరియు కస్టమర్ నమ్మకాన్ని బలోపేతం చేసింది. దాని ఊపందుకోవడంపై ఆధారపడి, ఫిబ్రవరి 2024లో విక్రయించిన 25,220 యూనిట్లతో పోల్చితే అమ్మకాలలో పెరుగుదల గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది, ఇది అన్ని టచ్పాయింట్ లలో అసమానమైన నాణ్యతను అందించడానికి మరియు అత్యుత్తమ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి టయోటా యొక్క పెరుగుతున్న నిబద్ధతను మరింత పటిష్టం చేస్తుంది. బలమైన పనితీరు గురించి వ్యాఖ్యానిస్తూ, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "టొయోటా బ్రాండ్ పై మా కస్టమర్ లు తమకున్న అచంచల విశ్వాసానికి ధన్యవాదాలు. ఎంపివి లు మరియు ఎస్యువి లు ప్రాథమిక వృద్ధి చోదకాలుగా కొనసాగుతున్నాయి, మొత్తం అమ్మకాలకు 68% సహకారం అందించాయి. ఇన్నోవా క్రిస్టా, ఇన్నోవా హైక్రాస్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్, హిలక్స్, ఫార్చ్యూనర్, లెజెండర్ మరియు రూమియన్ వంటి మోడళ్లకు బలమైన డిమాండ్ విశ్వసనీయమైన మరియు నాణ్యమైన ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది. అని అన్నారు.

## ఫిబ్రవరి 2025లో
# టివిఎస్ మోటార్ కంపెనీ విక్రయాలు 10% వృద్ధి

TVS

బెంగళూరు : టివిఎస్ మోటార్ కంపెనీ ఫిబ్రవరి 2024లో 368,424 యూనిట్ల నుంచి 10% వృద్ధితో ఫిబ్రవరి 2025లో 403,976 యూనిట్ల నెలవారీ విక్రయాలను నమోదు చేసింది. ఫిబ్రవరి 2024లో అమ్మకాలు 357,810 యూనిట్ల నుండి ఫిబ్రవరి 2025లో 391,889 యూనిట్లకు పెరగడంతో మొత్తం ద్విచక్ర వాహనాలు 10% వృద్ధిని నమోదు చేశాయి. దేశీయ ద్విచక్ర వాహన విక్రయాలు 3% వృద్ధిని నమోదు చేశాయి. అమ్మకాలు ఫిబ్రవరి 2024లో 267,502 యూనిట్ల నుండి ఫిబ్రవరి 2020లో 220 యూనిట్లకు పెరిగాయి. ఫిబ్రవరి 2024లో అమ్మకాలు 184,023 యూనిట్ల నుండి ఫిబ్రవరి 2025లో 192,960 యూనిట్లకు పెరగడంతో మోటార్ సైకిల్ 5% వృద్ధిని నమోదు చేసింది. ఫిబ్రవరి 2024లో 132,152 యూనిట్ల నుండి 164,415 యూనిట్లకు 164,415 యూనిట్లకు పెరగడంతో స్కూటర్ 24% వృద్ధిని నమోదు చేసింది.

## ఫిబ్రవరి 2025లో హ్యుందాయ్ మోటార్ ఇండియా
# 58,727 యూనిట్ల విక్రయాలు



గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఫిబ్రవరి 2025లో 58,727 యూనిట్ల మొత్తం నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది, ఇందులో దేశీయ అమ్మకాలు 47,727 యూనిట్లు మరియు 11,000 యూనిట్ల ఎగుమతి అమ్మకాలు ఉన్నాయి. అమ్మకాలపై హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ యొక్క హోల్-టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "ఫిబ్రవరి 2025లో ఎగుమతి అమ్మకాలలో 6.8% YY వృద్ధితో, మా మేడ్-ఇన్-ఇండియా ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ను మేము చూస్తున్నాము, ఇది ప్రపంచ వ్యాప్తంగా హ్యుందాయ్ బలమైన ఆమోదాన్ని ప్రతిబింబిస్తుంది. ఎగుమతులను ఆప్టిమైజ్ చేయడం ద్వారా, మేము హ్యుందాయ్ మోటార్ కంపెనీకి కీలకమైన ఎగుమతి కేంద్రంగా హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ స్థానాన్ని బలోపేతం చేయడం కొనసాగిస్తాము. దేశీయ విక్రయాల విషయంలో, భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నప్పటికీ, యూనియన్ బడ్జెట్ 2025లో ప్రతిపాదించిన పన్ను సంస్కరణలు మరియు మెరుగైన లిక్విడిటీ మార్కెట్కు అవసరమైన డిమాండ్ను పెంచుతాయని మేము ఆశాజనకంగా ఉన్నాము.

# 4000 ఉద్యోగులను నియమించుకుంటున్న సైలా

Sila

ముంబై: రియల్ ఎస్టేట్ ప్లాట్ఫారమ్ సైలా, దేశవ్యాప్తంగా 50ం కొత్త క్లయింట్లు పొందడం ద్వారా కొత్త సంవత్సరాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ విస్తరణకు అనుగుణంగా, సైలాముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో మార్చి 2025 నాటికి 4,000ం ఉద్యోగాలు అంది స్తోంది. జెఎస్డబ్ల్యూ స్టీల్, జిందాల్ స్టీల్ అండ్ పవర్, ఫాక్స్ కాన్, ఎల్ అండ్ టి టెక్నాలజీ సర్వీసెస్, జెఎం ఫైనాన్స్, డి ఎల్ ఎఫ్ , పిరమల్, హోండా, టివిఎస్, బ్రిగేడ్ - వరల్డ్ ట్రేడ్ సెంటర్, ప్రెస్టీజ్ ఎస్టేట్స్, ఐసిఐసిఐ ప్రుడెన్షి యల్ వంటి సంస్థలు కొత్త క్లయింట్లుగా చేరాయి. సైలా డైరెక్టర్ రాఘవ్ కపూర్ మాట్లాడుతూ, "గత 45 రోజుల్లో అనేక కంపెనీలు మా సేవలపై నమ్మ కం ఉంచాయి. ప్రస్తుతం సైలాదేశవ్యాప్తంగా 200 మిలియన్ చదరపు అడుగు ల ఆస్తిని నిర్వహిస్తుంది మరియు 25,000+ మంది ఉద్యోగులను కలిగి ఉంది." మీ పేరు, నంబర్ మరియు కావలసిన స్థలాన్ని మా WhatsAppకు పంపండి, మా టీమ్ మిమ్మల్ని సంప్రదిస్తుంది- +917738259830.... సైలా వికలాంగుల నియామకాన్ని ప్రోత్సహిస్తోంది. మేము స్త్రీ ముక్తి సంఘటన బాంబే ఫౌండేషన్ ఆఫ్ డెఫ్ ఉమెన్ ,మరియు నాష్మో లాంటి ఎన్ జిఓలతో కలిసి పనిచేస్తున్నాం.

- సమయానికి జీతం: ప్రతి నెల 7వ తేదీలోపు జీతం చెల్లించబడుతుంది.
- విద్యా సహాయం: మార్పు ఫౌండేషన్ కోసం ద్వారా, 1 సంవత్సరం పూర్తయిన తర్వాత మీ పిల్లల విద్యా ఖర్చులను సైలా భరిస్తుంది.
- అభివృద్ధి అవకాశాలు: 300ం ఉద్యోగులు జనిటర్/సహాయక స్థాయి నుండి పై స్థాయికి ఎదిగారు.
- శిక్షణ & వృత్తి పురోగతి: కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు సైలా శిక్షణ కార్యక్రమాలు అందిస్తోంది.

# విజయవంతంగా ముగిసిన ఎలక్రామా 2025

ELECRAMA 2025
Powering the Future of Energy


హైదరాబాద్: ఎయిర్ఇండియా ఎక్స్‌ప్రెస్ తన 'పేడే సేల్'ను ప్రారంభించింది, ఎక్స్ప్రెస్ వాల్యూ ఛార్జీలు 1,535 నుండి మరియు జీరో చెక్-ఇన్ బ్యాగేజ్ ఎక్స్ప్రెస్ లైట్ ఛార్జీలు ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్, కాంలో ప్రత్యేకంగా 1,385నుండి అందు బాటులో ఉన్నాయి. ఈ సేల్ మార్చి 2, 2025 వరకు చేసిన బుకింగ్లకు, సెప్టెంబర్ 19, 2025 వరకు ప్రయాణానికి తెరిచి ఉంటుంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తన అవార్డు గెలుచుకున్న వెబ్‌సైట్ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్.కాం ద్వారా చేసిన ఎక్స్‌ప్రెస్ లైట్ బుకింగ్‌లపై జీరో కన్వీనియన్స్ ఫీజును అందిస్తుంది. ఎక్స్ ప్రెస్ లైట్ ఛార్జీలు అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తాయి, అదనంగా, ఎయిర్‌లైన్ వెబ్‌సైట్ లాయల్టీ సభ్యులకు అద్భుతమైన డీల్‌లను అందిస్తుంది, వీటిలో ఎక్స్‌ప్రెస్ బిజ్ సీట్లకు అప్ గ్రేడ్‌లపై ప్రత్యేక తగ్గింపులు ఉన్నాయి, ఇది ఎయిర్ లైన్ యొక్క బిజినెస్ క్లాస్ సమానమైనది, ఇది పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న 58 అంగుళాల వరకు సీట్ పిచ్తో ఉంటుంది.
ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ ఇటీవల దాని వేగవంతమైన విస్తరణలో భాగంగా చేర్చబడిన 33 బ్రాండ్ న్యూ బోయింగ్ 737-8 విమానాలలో బిజ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. అదనంగా, లాగిన్ అయిన సభ్యులు 10 కిలోల ఎక్స్ సెస్ చెక్-ఇన్ బ్యాగేజీపై 25% తగ్గింపు మరియు 3 కిలోల ఎక్స్ట్రా క్యారీ-ఆన్ బ్యాగేజీపై 25% తగ్గింపును పొందుతారు. లాయల్టీ సభ్యులు 'గౌర్మైర్' హాట్ మీల్స్, ప్రైమ్ సీట్ ఎంపిక మరియు ఎక్స్ప్రెస్ అహెడ్ ప్రాధాన్యత సేవలపై కూడా 25% తగ్గింపును పొందుతారు.

# ఎన్ఎస్ఈ, గోవా సర్కార్‌ల 'స్టూడెంట్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్'




గోవా - బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ రంగంలో గోవా యువతను పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం లక్ష్యంగా 'స్టూడెంట్ స్కిల్లింగ్ ప్రోగ్రామ్'ను ప్రారంభించడానికి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా మరియు గోవా ప్రభుత్వం చేతులు కలిపాయి. రెండు సంస్థల మధ్య ఒక అవగాహన ఒప్పందం) కుదిరింది, ఇది పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడం మరియుబిఎస్ఎఫ్ఐ రంగంలో వారి ఉపాధి సామర్థ్యాన్ని పెంచడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. యువత నైపుణ్యం పెంచడంలో ఎన్ ఎస్ఈతో భాగస్వామ్యం కుదుర్చుకున్న ఉత్తరాఖండ్, మేఘాలయ, ఛత్తీస్ గఢ్ మరియు అస్సాం తర్వాత గోవా 5వ రాష్ట్రం.
గోవాలోని సాంక్వెలిమ్లోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్ వద్ద గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ సమక్షంలో గోవా ప్రభుత్వ ఉన్నత విద్యా డైరెక్టరేట్ డైరెక్టర్ భూషణ్ కె. సవైకర్ మరియు ఎన్ ఎస్ ఈ చీఫ్ బిజినెస్ డెవలప్ మెంట్ ఆఫీసర్ రామ్ కృష్ణన్ ఈ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు.
గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ మాట్లాడుతూ, "నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మరియు గోవా ప్రభుత్వం మధ్య ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం, గోవా యువతను బ్యాంకింగ్, ఆర్థిక సేవలు మరియు బీమా రంగంలో పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో సన్నద్ధం చేయాలనే మా నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ విద్యార్థి నైపుణ్య కార్యక్రమం మా ప్రతిభావంతులైన యువతకు ప్రతిఫలదాయకమైన కెరీర్ లకు మార్గాలను సృష్టిస్తుంది, అదే సమయంలో క్యాపిటల్ మార్కెట్ స్థలంలో నైపుణ్యం కలిగిన నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్ను పరిష్కరిస్తుంది. ఎన్ ఎస్ఈ వంటి ప్రముఖ సంస్థతో భాగస్వామ్యం చేయడం ద్వారా, మా విద్యార్థులు పరిశ్రమ ప్రమాణాలు మరియు ఉద్భవిస్తున్న ధోరణులకు అనుగుణంగా ప్రపంచ స్థాయి శిక్షణ పొందుతున్నారని మేము నిర్ధారిస్తున్నాము. ఈ సహకారం గోవాను జ్ఞాన కేంద్రంగా మార్చడం మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందడానికి మా యువతను శక్తివంతం చేయడం అనే మా ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనం." అని అన్నారు.

# చరిత్ర సృష్టించిన అలన్ వాకర్





హైదరాబాద్: అంతర్జాతీయ ఎలక్ట్రానిక్ మ్యూజిక్ పవర్ హౌస్ గా పేరొందిన అలన్ వాకర్ ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో నాలుగు నగరాల్లో సందడి చేయనున్నాడు. 2024 అక్టోబర్లో వాకర్ వరండ్ టూర్లో భాగంగా భారతదేశంలోని 9 నగరాల్లో పర్యటించి రికార్డులు బద్దలుకొట్టాడు. అప్పట్లో ఆ 9 నగరాల్లో కలిపి 1,60,000 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. వారందరినీ తన సిగ్నేచర్ సౌండ్, ఎలక్ట్రిఫయింగ్ ఎనర్జీతో వాకర్ ఉర్రూతలూగించాడు. ఇప్పుడు ఏప్రిల్లో హైదరాబాద్, గువాహటి, భువనేశ్వర్, జైపూర్ నగరాల ప్రేక్షకులకు అనిర్వచనీయమైన లైవ్ అనుభూతిని అందించనున్నాడు.
అలన్ వాకర్ ఇండియా టూర్ ఏప్రిల్ 17న గువాహటితో ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 18న హైదరాబాద్‌లను, 19న భువనేశ్వర్, 20వ తేదీన జైపూర్లో షోలు ఉంటాయి. ఫిబ్రవరి 28 మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రత్యేకంగా బుక్ మైషోలో టికెట్ల అమ్మకాలు మొదలవుతాయి. ప్రారంభధర కేవలం రూ.999/- మాత్రమే.
అలన్ వాకర్ గ్లోబల్ టూర్‌లో భాగంగా చివరిసారిగా భారత్‌లో పర్యటించడం చారిత్రాత్మకం. ముంబై, బెంగళూరు, ఢిల్లీ ఎన్సీఆర్, అహ్మదాబాద్, కొచ్చి, హైదరాబాద్, పుణె, షిల్లాంగ్, చెన్నై నగరాల్లో సాగిన ఈ టూర్ అపూర్వమైన ఓటింగ్, అసమాన శక్తితో దేశంలో అత్యధికంగా అమ్ముడైన అంతర్జాతీయ పర్యటనగా రికార్డు సృష్టించింది.
ఈ సందర్భంగా స్పేస్ బౌండ్ కంపెనీ సీఈఓ కరణ్ సింగ్ మాట్లాడుతూ, "వాకర్ వరండ్ టూర్ మన మార్కెట్లో అంతర్జాతీయ కళాకారులకు సాధ్యమయ్యేవాటిని పూర్తిగా పునర్నిర్వచించింది. గత ఏడాది పర్యటనకు వచ్చిన విశేష స్పందన చూసినప్పుడు దీన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశాన్ని గుర్తించాం. ఈ విస్తరణ దేశంలోని విభిన్న ప్రాంతాలలో ప్రపంచ ప్రతిభావంతులను పరిచయం చేయాలన్న మా నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఇన్నాళ్లూ అంతర్జాతీయ కళాకారులు రాని మార్కెట్లకు వాకర్ ను తీసుకురావడంలో అసాధారణ విజయం.. ప్రపంచస్థాయి వినోదం మెట్రోలకే పరిమితం కాకూడదనే మా నమ్మకాన్ని రుజువు చేస్తుంది. దేశమంతా మరింతమంది అంతర్జాతీయ కళాకారులను తీసుకురావడం ద్వారా ఈ జోరును కొనసాగించాలని మేము నిశ్చయించుకున్నాము. మా విజన్ ను స్వీకరించడానికి, దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులతో కనెక్ట్ కావడానికి వాకర్ సుముఖత భారతీయ ప్రేక్షకులతో అతడి సంబంధాన్ని ప్రతిబింబిస్తుంది. గ్లోబల్ టూరింగ్ సర్క్యూట్ లో భారత్ స్థానాన్ని మార్చే మా మిషన్ కు ఇది ఆరంభం మాత్రమే" అని చెప్పారు.

# బంధన్ మ్యూచువల్ ఫండ్ బంధన్ క్రిసిల్- ఐబిఎక్స్ ఫండ్




హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ బంధన్ క్రిసిల్-ఐబిఎక్స్ 10:90 గిల్ట్ + ఎస్ డిఎల్ ఇండెక్స్ - డిసెంబర్ 2029 ఫండ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది ఓపెన్-ఎండ్ టార్గెట్ మెచ్యూరిటీ ఇండెక్స్ ఫండ్, ఇది పెట్టుబడిదారులకు నిర్మాణాత్మక మరియు సార్వభౌమ-ఆధారిత పెట్టుబడి అవకాశాన్ని అందిస్తుంది. 90% స్టేట్ డెవలప్ మెంట్ లోన్ లు మరియు 10% ప్రభుత్వ సెక్యూరిటీలు (G-సెకన్లు)తో కూడిన పోర్ట్ఫోలియోకు బహిర్గతం చేయడానికి ఈ ఫండ్ రూపొందించబడింది. డిసెంబరు 2029లో నిర్వచించిన మెచ్యూరిటీతో, పెట్టుబడి పదవీకాలం మరియు రాబడి సంభావ్యతపై స్పష్టతతో పెట్టుబడిదారులను అభివృద్ధి చెందుతున్న వడ్డీ రేటు చక్రంలో పాల్గొనడానికి ఫండ్ అనుమతిస్తుంది. కొత్త ఫండ్ ఆఫర్ ఫిబ్రవరి 25, 2025న ప్రారంభమవుతుంది మరియు మార్చి 05, 2025న ముగుస్తుంది. పె బంధన్ ఏఎంసి సీఈఓ విశాల్ కపూర్ మాట్లాడుతూ, "స్థిర-ఆదాయ ల్యాండ్ స్కేప్ అభివృద్ధి చెందుతోంది, మారుతున్న మార్కెట్ పరిస్థితులను నావిగేట్ చేయడానికి పెట్టుబడిదారులు సరైన సాధనాలను ఎంచుకోవడం చాలా అవసరం. నిర్వచించబడిన మెచ్యూరిటీ తేదీతో ఫండ్లో పెట్టుబడి పెట్టడం వలన స్కీమ్ ల మెచ్యూరిటీ వరకు ఉంచినట్లయితే, రాబడి యొక్క సహేతుకమైన దృశ్యమానతతో సులభమైన లిక్విడిటీని అందించే అధిక-నాణ్యత సాధనాలను పెట్టుబడిదారులు యాక్సెస్ చేయడానికి అనుమతిస్తుంది. అదనంగా, ప్రస్తుతం, మేము రేట్ కట్ సైకిల్లోకి ప్రవేశించినందున 4-5 సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే ఎస్డిఎల్ లకు అధిక డిమాండ్ ఉంటుందని భావిస్తున్నారు మరియు ఎస్ డిఎల్ ల జారీ విధానం ఈ విభాగంలో సరఫరాలో గణనీయమైన పెరుగుదలను సూచించలేదు. బంధన్ క్రిసిల్-ఐబిఎక్స్ 10:90 గిల్ట్ ౦ గిల్ట్ ౦ఎస్ డిఎల్ ఇండెక్స్ - డిసెంబర్ 2029 ఫండ్, ఆప్టిమైజ్ చేసిన వ్యవధి మరియు సహేతుకమైన అక్రూవల్లతో సార్వభౌమ-ఆధారిత పోర్ట్ఫోలియోను అందించడం ద్వారా పెట్టుబడిదారులకు ఈ డైనమిక్స్ పై పెట్టుబడి పెట్టడంలో సహాయపడటానికి రూపొందించబడింది. అన్నారు. కార్పొరేట్ బాండ్ వక్రరేఖ యొక్క పొడవైన ముగింపు వ్యవధి ఎక్స్పోజర్ను అందిస్తుంది, సార్వభౌమ వక్రరేఖతో పోలిస్తే ఇది ఆకర్షణీయంగా ఉండకపోవచ్చు. దీనికి విరుద్ధంగా, సార్వభౌమ వక్రరేఖలో విలోమం లేకపోవటం వలన SDLలు రేట్-కట్ సైకిల్‌కు నిర్మాణాత్మకంగా మంచి స్థానంలో ఉన్నాయని నిర్ధారిస్తుంది, ఇది మరింత సమతుల్య మరియు సమర్థవంతమైన పెట్టుబడి అవకాశాన్ని అందిస్తుంది. అలాగే, బహుళ నిర్మాణ కారకాలు SDLలకు డిమాండ్ను పెంచుతున్నాయి. దీర్ఘకాలిక G-Sec జారీలు మరియు బైబ్యాక్ లపై ప్రభుత్వం దృష్టి సారించడం వలన షార్ట్-ఎండ్ G-సెకన్ ల సరఫరా తగ్గుతుంది, ఈల్డ్ లను తగ్గించవచ్చు మరియు SDLల వంటి ఇతర సార్వభౌమ ఆస్తులకు డిమాండ్ పెరుగుతుంది. RBI యొక్క ముసాయిదా LCR ఫ్రేమ్ వర్క్ లిక్విడిటీ కవరేజ్ అవసరాలను పెంచడానికి సెట్ చేయబడింది, బ్యాంకులు అధిక-నాణ్యత లిక్విడ్ ఆస్తులను తమ హోల్డింగ్‌లను బలోపేతం చేయడానికి ప్రేరేపిస్తుంది. క్రెడిట్ వృద్ధి మందగించడం బ్యాంకులు తమ పెట్టుబడి పుస్తకాలను విస్తరించడానికి ప్రోత్సహిస్తోంది, అయితే పెరుగుతున్న ప్రధాన ద్రవ్యత సావరిన్ సెక్యూరిటీల డిమాండ్‌కు మరింత మద్దతునిస్తుంది.

# చరిత్ర సృష్టించిన కర్వ్.ఈవీ



కన్యాకుమారి: భారతదేశపు అగ్రగామి ఈవీ తయారీ సంస్థ మరియు దేశ ఈవీ విప్లవానికి పునాది వేసిన టాటా.ఈవీ, కర్వ్.ఈవీ మోడల్తో దేశపు ఉత్తర నుండి దక్షిణ చివర వరకూ వేగవంతమైన ఈవీ ప్రయాణాన్ని పూర్తి చేసింది. కేవలం 76 గంటలు 35 నిమిషాల్లో కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 3,823 కిలోమీటర్ల ప్రయాణాన్ని పూర్తిచేసి, గత రికార్డును (నెక్సాన్ ఈవీ మ్యాక్స్) 19 గంటలు తగ్గించడంతో కొత్త రికార్డు సృష్టించింది. ప్రయాణంలో 20 జాతీయ రికార్డులను కూడా నెలకొల్పింది. ఈ విశేషమైన ప్రయాణాన్ని కేవలం 16 ఛార్జింగ్ స్టాప్లతో పూర్తి చేయడం విశేషం. 2023లో నెక్సాన్ ఈవీ మ్యాక్స్ కోసం ఛార్జింగ్ సమయం 28 గంటలు ఉండగా, ఇప్పుడు అది కేవలం 17 గంటలకు తగ్గడం టెక్నాలజీలోని అభివృద్ధిని స్పష్టం చేస్తోంది. అంతేకాదు భారతదేశం అంతటా వేగవంతమైన ఛార్జింగ్ నెట్ వర్క్ విస్తరణ కూడా ఈ విజయానికి కారణం. ఈ ప్రయాణానికి శ్రీనగర్‌లో జమ్మూ & కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఫిబ్రవరి 25, 2025 న ఉదయం 4:00 గంటలకు ప్రారంభమైన కర్వ్.ఈవీ ప్రయాణం మార్గమధ్యలో వివిధ వాతావరణ పరిస్థితులు, భిన్నమైన భౌగోళిక మార్గాలు, ఈవీ ఛార్జింగ్ నెట్ వర్క్ సౌకర్యాలను వినియోగించుకుని, ఫిబ్రవరి 28, 2025 రోజున ఉదయం 8:35 గంటలకు కన్యాకుమారిలోని ఎంపీ శ్రీ విజయ్ వసంత్ చేతులమీదుగా స్వాగతించబడింది. ఈ ప్రయాణం గురించి టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మెబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవాత్స మాట్లాడారు. "ఈ ప్రయాణం ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలతో ఎంత సులభంగా, సమర్థంగా, మరియు ఆనందంగా ప్రయాణం చేయవచ్చో తెలియజేయడమే మా లక్ష్యం. రోజుకు సుమారు 1,200 కిలోమీటర్ల ప్రయాణ లక్ష్యంతో 55 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ మరియు ఏసిటిఐ.ఈవీ ఆర్కిటెక్చర్‌పై ఆధారపడిన కర్వ్.ఈవీ దీర్ఘకాల ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మరియు అలసట లేకుండా చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 18,000 ఛార్జింగ్ స్టేషన్లు ఉండటంతో ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతాల్లో వేగవంతమైన ఛార్జింగ్ నెట్ వర్క్ అందుబాటులో ఉంది." అన్నారు.

# యువతలో పెరుగుతున్న ఆస్టియో ఆర్థరైటిస్



హైదరాబాద్ : ఒకప్పుడు వృద్ధుల పరిస్థితిగా భావించే ఆస్టియో ఆర్థరైటిస్ ఇప్పుడు 25-40 ఏళ్ల మధ్య వయస్కులపై ఎక్కువగా ప్రభావం చూపుతోంది. ఎముకల చివరలను కుషన్ చేసే రక్షిత మృదులాస్థి కాలక్రమేణా క్షీణించినప్పుడు సంభవించే పరిస్థితి ఇది. ఆస్టియో ఆర్థరైటిస్ ఏదైనా ఉమ్మడిని దెబ్బతీసినప్పటికీ, ఇది ఎక్కువగా చేతులు, మోకాలు, తుంటి మరియు వెన్నెముకలోని కీళ్ళను ప్రభావితం చేస్తుంది. నిశ్చల జీవనశైలి ఈ ప్రమాదకర ధోరణికి ప్రధాన కారణమని హైదరాబాద్ లోని మావెన్ మెడికల్ సెంటర్ సీనియర్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ బాలాజీ పటేల్ కోలా పేర్కొన్నారు. "ఎక్కువ సేపు కూర్చోవడం, పేలవమైన భంగిమ మరియు శారీరక శ్రమ లేకపోవడం వంటి నిశ్చల ఉద్యోగాలు ప్రారంభ ఆస్టియో ఆర్థరైటిస్కు ప్రధాన దోహదం చేస్తాయి. స్థూలకాయం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు అధిక తీవ్రత కలిగిన క్రీడలు లేదా శారీరకంగా డిమాండ్ చేసే పని నుండి పునరావృతమయ్యే ఉమ్మడి ఒత్తిడి వంటి అంశాలు ఉమ్మడి క్షీణతను వేగవంతం చేస్తాయి. మానసిక ఒత్తిడి కూడా శరీరంలో మంటను ప్రేరేపించడం ద్వారా పాత్ర పోషిస్తుంది" అని డాక్టర్ కోలా చెప్పారు. "ఆధునిక చికిత్సా ఎంపికలు ఇప్పుడు అత్యంత ప్రభావవంతమైన శస్త్ర చికిత్సేతర పరిష్కారాలను అందిస్తాయి. జెనిక్యులర్ ఆర్టరీ ఎంబోలైజేషన్ (జిఎఇ) మరియు ప్లేట్లెట్-రిచ్ ప్లాస్మా (పిఆర్పి) థెరపీ వంటి కనీస ఇన్వాసివ్ చికిత్సలు ఆస్టియో ఆర్థరైటిస్ సంరక్షణను నొప్పిని తగ్గించడం, చలనశీలతను పెంచడం మరియు శస్త్రచికిత్స అవసరం లేకుండా రోగులు వారి రోజువారీ జీవితాలకు త్వరగా తిరిగి రావడానికి వీలు కల్పిస్తున్నాయి.

# ఫిబ్రవరిలో 18% పెరిగిన ఎన్ఎండిసి అవుట్ పుట్



హైదరాబాద్ : భారతదేశపు అతిపెద్ద ఇనుప ఖనిజం త్రవ్వకం, ఎన్ఎండిసి ఫిబ్రవరి 2025కి 4.62 మిలియన్ టన్నుల ఉత్పత్తి మరియు 3.98 మిలియన్ టన్నుల అమ్మకాలను నివేదించింది. ఈ ఉత్పత్తి ఉత్పత్తి ఫిబ్రవరి 2024లో 18% వృద్ధిని సాధించింది మరియు కంపెనీ చరిత్రలో అత్యధిక ఫిబ్రవరి నెల ఉత్పత్తిగా నిలిచింది.
ఎన్ఎండిసి సంచిత వాల్యూమ్ లు ఫిబ్రవరి 2025 వరకు ఉత్పత్తిలో 40.49 మిలియన్ టన్నులు మరియు అమ్మకాలలో 40.20 మిలియన్ టన్నులుగా ఉన్నాయి. క్యుములేటివ్ ప్రొడక్షన్ ఫిగర్ ప్రారంభం నుండి 11 నెలల్లో ఉత్పత్తి చేయబడిన కంపెనీ యొక్క అత్యుత్తమ వాల్యూమ్ ను కూడా అన్లాక్ చేసింది. FY25లో స్థిరమైన వృద్ధి సంస్థ యొక్క ప్రతిష్ఠాత్మక విస్తరణ ప్రణాళికలకు బలమైన పునాదిని వేసింది మరియు మైనింగ్ ల్యాండ్ స్కేప్ కు NMDC యొక్క సహకారాన్ని బలపరిచింది.
కంపెనీ సిఎండి (అదనపు ఛార్జ్) అమితవ ముఖర్జీ మాట్లాడుతూ, "ఉత్పత్తి ఉత్పత్తిలో 18% పెరుగుదల బలమైన కార్యాచరణ వేగాన్ని సూచిస్తుంది. ఈ రకమైన స్థిరమైన వృద్ధి అనేది ఒక వినూత్నమైన మరియు తెలివిగల స్ఫూర్తితో నడిచే సమర్థవంతమైన మైనింగ్ పర్యావరణ వ్యవస్థ యొక్క ఫలితం. ఆర్థిక ఏడాది 25లో కొత్త మైలురాళ్లను దాటేందుకు మా బృందం కనికరం లేకుండా ఉంది. భవిష్యత్తును పరిశీలిస్తే, "రాబోయే ఆర్థిక సంవత్సరం నిర్ణయాత్మక విస్తరణ మరియు కొత్త అవకాశాలతో ముడిపడి ఉంది. భారతదేశంలో స్వావలంబనను ప్రోత్సహించేందుకు మా ప్రయత్నాలు కొనసాగుతాయని మేము విశ్వసిస్తున్నామన్నారు.

# 92శాతం పెరిగిన ఇన్సురెన్స్ దేకో నెట్‌వర్క్

InsuranceDekho

భారతదేశపు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇన్సుర్టెక్ ప్లాట్ ఫారమ్ అయిన ఇన్సురెన్స్ దేకో, తన ఏజెంట్ భాగస్వామ్య నెట్వర్క్లో అసాధారణమైన వృద్ధిని ప్రకటించింది. గత ఏడాది కాలంలో, కంపెనీ 95,000 మందికి పైగా కొత్త ఏజెంట్ భాగస్వాములను చేర్చుకుంది, దీని ద్వారా భాగస్వామ్య నెట్వర్క్లో ఏటా 92% వృద్ధిని సాధించింది. డిసెంబర్ 2024 నాటికి మొత్తం 2,20,000 ఏజెంట్లను కలిగి ఉంది. ఈ చేరికలు కంపెనీని దేశంలోని 99% పిన్ కోడ్లను చేరుకునేలా చేసింది. ఇందులో 86% ఏజెంట్లు టియర్ 2, టియర్ 3 నగరాల్లో పని చేస్తున్నారు. ఈ విస్తరణ రాజస్థాన్ లోని సిక్కర్, పశ్చిమ బెంగాల్ లోని కృష్ణనగర్, నాగాలాండ్ లోని జున్హెబోటో, ఉత్తరప్రదేశ్ లోని ముజఫర్ నగర్ వంటి నగరాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాకుండా, హిమాచల్ ప్రదేశ్ లోని లాహౌల్-స్పితి, మిజోరాంలోని సెర్చిప్ వంటి అత్యంత దూర ప్రాంతాలకు కూడా కంపెనీ చేరుకుంది. ఈ విజయంపై ఇన్సురెన్స్ దేకో బి2బి2సి విభాగం ఉపాధ్యక్షుడు మరియు విభాగాధిపతి పంకజ్ గోయెంకా మాట్లాడుతూ,"మన ఏజెంట్ నెట్ వర్క్ విస్తరణ ద్వారా దేశంలోని ప్రతి ప్రాంతానికి భీమా సేవలను తీసుకెళ్లే లక్ష్యాన్ని సాధిస్తున్నాం. 99% పిన్ కోడ్లను చేరుకోవడం వల్ల భీమా అందుబాటులో లేని ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక రక్షణ అందించే అవకాశాన్ని కల్పిస్తున్నాం. ఇది కేవలం సంఖ్యల విషయమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో భీమా పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ఒక కీలకమైన అడుగు" అని తెలిపారు.

# బీహార్‌కు విస్తరించిన ఆకాశ ఎయిర్




ఆకాశ ఎయిర్, భారతదేశపు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎయిర్‌లైన్, ఢిల్లీ నుండి రాకపోకలతో నేరుగా కనక్టివిటీని అందిస్తూ తమ నెట్‌వర్క్‌కి 28వ నగర గమ్యస్థానంగా దర్భంగా చేరికను ప్రకటించింది. ఇది ఏప్రిల్ 04, 2025 నుండి అమల్లోకి వస్తుంది. ఎయిర్‌లైన్ ఢిల్లీ (ఢిల్లీలో విమానం మారవలసిన అవసరం లేదు) ద్వారా హైదరాబాద్ మరియు దర్భంగాల మధ్య విమానాలను రోజు ఆపరేట్ చేస్తుంది. పర్యాటక కేంద్రం మరియు రెండు ప్రధానమైన మెట్రోస్ మధ్య కనక్టివిటీని మెరుగుపరుస్తుంది.
ప్రవీణ్ అయ్యర్, సహ-స్థాపకులు మరియు ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, ఆకాశ ఎయిర్ మాట్లాడుతూ, "విస్తృతమైన చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాధాన్యత గల నగరాన్ని 28వ గమ్యస్థానంగా మా అత్యంత వేగంగా విస్తరిస్తున్న నెట్ వర్క్‌కు చేర్చినందుకు ఎంతో ఆనందిస్తున్నాము. ఈ కొత్త మార్గం ప్రాంతీయ కనక్టివిటీని శక్తివంతం చేయడానికి మరియు ప్రయాణికులకు అందుబాటులో ఉంచడాన్ని మెరుగుపరచడానికి మా కట్టుబాటును సూచిస్తోంది. దర్భంగాను ఢిల్లీ మరియు హైదరాబాద్‌తో కలపడం ద్వారా, మేము కస్టమర్లకు సకాలంలో, సరసమైన మరియు నమ్మకమైన ప్రయాణ ఆప్షన్స్ ను అందించే లక్ష్యంతో పాటు ఈ ప్రాంతం ఆర్థిక, పర్యాటక వృద్ధికి తోడ్పడుతున్నాము." అని అన్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
2 మార్చి 2025



# ఎన్నికల రేసులో నేనూ ఉన్నా

- కెనడా మంత్రి అనితా ఆనంద్
- తదుపరి ఫెడరల్ ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టీకరణ



కెనడా : కెనడాలో ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేస్తానని గత నెలలో ప్రకటించారు. ఈ క్రమంలో తదుపరి ప్రధాని ఎన్నిక ఆసక్తిగా మారింది. అయితే, కొన్ని రోజుల ముందు పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించిన రవాణా మంత్రి, భారత సంతతికి చెందిన అనితా ఆనంద్ తాజాగా మరో ప్రకటన చేశారు. తదుపరి ఫెడరల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'అమెరికా చట్టవిరుద్ధమైన సుంకాల బెదిరింపుల నేపథ్యంలో కెనడా అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మన దేశ భవిష్యత్తుకు సంబంధించి ఇది చాలా క్లిష్టమైన సమయం. ఇలాంటి సమయంలో నేను దూరంగా ఉండలేను. ప్రజలకు నా సేవలు అందించడానికి, తదుపరి ఫెడరల్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నా' అని ఆమె రాసుకొచ్చారు. ట్రూడో రాజీనామా ప్రకటన అనంతరం ప్రధాని రేసులో పలువురి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అందులో అనితా ఆనంద్ పేరు కూడా ఉంది. అయితే, కొన్నాళ్లక్రితం ప్రధాని రేసు నుంచి తాను తప్పుకొంటున్నట్లు ఆమె ప్రకటించారు. ఓక్విల్లే పార్లమెంట్ ఎంపీగా మరలా ఎన్నికవ్వాలని కోరుకోవట్లేదన్నారు. ఈ క్రమంలోనే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తాజాగా వెల్లడించారు. తమిళ్, పంజాబీ మూలాలున్న అనితా 2019లో ఓక్ విల్లే నుంచి ఎంపీగా ఎన్నికైన వెంటనే ట్రూడో క్యాబినెట్లో చోటు దక్కించుకున్నారు. 2019 నుంచి 2021 వరకు ప్రజాసేవల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రెండేళ్ల పాటు రక్షణమంత్రిగానూ వ్యవహరించారు. ఇటీవల మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ తర్వాత రవాణా, అంతర్గత వాణిజ్య వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె తండ్రి తమిళనాడుకు చెందిన ఫిజీషియన్, తల్లి పంజాబ్కు చెందినవారు. ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. దీంతో ఆయన స్థానంలో తదుపరి నాయకుడిని ఎన్నుకునే పనిలో పార్టీ నిమగ్నమైంది. ఈక్రమంలో తదుపరి ప్రధాని రేసులో లిబరల్ పార్టీ నేతలు క్రిస్టినా ఫ్రీలాండ్, మార్క్ కార్నీ, డొమినిక్ లీ బ్లాంక్, మెలనీ జోలీ, ఫ్రాంకోయిస్ ఫిలిప్పీ, క్రిస్టీ క్లార్క్తో పాటు భారత సంతతి ఎంపీలు అనిత ఆనంద్, జార్జ్ చాహల్ పేర్లు వినిపిస్తున్నాయి.

# ప్రపంచంలోనే అత్యుత్తమ భాష సంస్కృతం

- జహాన్-ఎ-ఖుస్రో కార్యక్రమంలో ప్రధాని మోదీ
- సూఫీ సంగీత ఉత్సవం జహాన్-ఎ-ఖుస్రావు 2025 రజతోత్సవం ప్రారంభం
- దేశ ప్రజలకు దీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని



న్యూఢిల్లీః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం (ఫిబ్రవరి 28) ఢిల్లీలోని సుందర్ నర్సరీలో జరిగిన గ్రాండ్ సూఫీ సంగీత ఉత్సవం జహాన్-ఎ-ఖుస్రావు-2025కు హాజరయ్యారు. ఈ సందర్భంగా, జహాన్-ఎ-ఖుస్రో కార్యక్రమంలో భిన్నమైన సువాసన ఉందని, ఈ సువాసన భారతదేశ నేల నుండి వస్తుందని ప్రధాని మోదీ అన్నారు. "హజ్రత్ అమీర్ ఖుస్రో స్వర్గంతో పోల్చిన హిందూస్తాన్. మన హిందూస్తాన్ స్వర్గపు తోట, ఇక్కడ ప్రతి రంగు సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఇక్కడి నేల స్వభావంలో ఏదో ప్రత్యేకత ఉంది. బహుశా అందుకే సూఫీ సంప్రదాయం హిందూస్తాన్కు వచ్చినప్పుడు, అది దాని స్వంత భూమితో అడుగుపెట్టినట్లు అనిపించింది" అని ప్రధాని మోదీ అన్నారు.

"పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుంది, మీ అందరికీ, దేశవాసులందరికీ రంజాన్ శుభాకాంక్షలు. ఇటువంటి సందర్భాలు దేశ కళ, సంస్కృతికి ముఖ్యమైనవి. అవి ఓదార్పునిస్తాయి. ఈ జహాన్-ఎ-ఖుస్రో సిరీస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోంది. ఈ 25 సంవత్సరాలలో, ఈ కార్యక్రమం ప్రజల మనస్సులలో చోటు సంపాదించుకోవడం ఒక గొప్ప విజయం" అని ప్రధాని మోదీ అన్నారు.

భారతదేశంలో సూఫీ సంప్రదాయం తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకుందన్నారు ప్రధాని. సూఫీ సాధువులు మసీదులు, ఖంఖాలకే పరిమితం కాలేదు. వారు పవిత్ర ఖురాన్ అక్షరాలను చదివారు. వేదాల పదాలను కూడా విన్నారు. వారు అజాన్ శబ్దానికి భక్తి పాటల మాధుర్యాన్ని జోడించారని కొనియాడారు. ఏ దేశ నాగరికత, సంస్కృతి అయినా దాని పాటలు, సంగీతంలో తమ స్వరాన్ని బట్టి తెలుస్తాయన్నారు. అది కళ ద్వారా వ్యక్తమవుతుంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు .

ఈ సందర్భంగా ప్రపంచంలోని అన్ని పెద్ద దేశాల కంటే భారతదేశం గొప్పదని హజ్రత్ ఖుస్రో అన్నారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. సంస్కృతం ప్రపంచంలోనే అత్యుత్తమ భాష అని ఆయన అన్నారు. భారతదేశంలోని ఋషులు గొప్ప పండితుల కంటే కూడా గొప్పవారని ఆయన స్పష్టం చేశారు. హజ్రత్ అమీర్ ఖుస్రోకు ఎంతో ఇష్టమైన వసంతం ఢిల్లీ వాతావరణంలోనే కాదు, ఖుస్రో ప్రపంచ గాలిలో కూడా ఉంది. ఇక్కడి సమావేశానికి వచ్చే ముందు, తెహ్ బజార్ను సందర్శించే అవకాశం లభించింది అని ప్రధాని మోదీ అన్నారు.

# కాబోయే అధ్యక్షుడు జేడీ వాన్స్

### ఎలాన్ మస్క్ సంచలన అంచనాలు



వాషింగ్టన్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ను ఉద్దేశిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో అగ్ర రాజ్యానికి ఆయనే అధ్యక్షుడు అవుతారని అంచనా వేశారు. దేశానికి మంచి నాయకుడిగా ఉంటారంటూ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా కొనియాడారు. "అమెరికా ఉపాధ్యక్షుడి హోదాలో ఉన్న జేడీ వాన్స్ అత్యుత్తమంగా పని చేస్తున్నారు. ఆయన దేశానికి కాబోయే అధ్యక్షుడు" అంటూ మస్క్ ఓ పోస్టుకు సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఈ పోస్టు నెట్టింట వైరల్ గా మారింది. కాగా.. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంలో మస్క్ కీలకపాత్ర పోషించారు. ట్రంప్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి టెస్లా అధినేత నేతృత్వంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డోజ్).. ప్రభుత్వ విభాగాల్లో ప్రక్షాళన కోసం పలు కీలక విధానాలు తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన అమెరికాకు భవిష్యత్తులో కాబోయే అధ్యక్షుడి విషయంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

# కాలుష్యానికి చెక్

- 15 ఏళ్లు దాటిన వాహనాలకు బంకుల్లో ఇంధనం బంద్
- ఢిల్లీ సర్కార్ సంచలన నిర్ణయం



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో కొలువు దీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు.

"పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదు" అని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

ప్రతిఏటా శీతాకాలం సమయంలో ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసి వేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.

# మణిపుర్తో స్వేచ్ఛాయుత వాతావరణం

- ప్రజల రాకపోకలు పరిస్థితులపై అమిత్ షా సమీక్ష
- మార్చి 8నుంచి మణిపుర్లోని అన్ని మార్గాల్లో రాకపోకలు
- సాగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం శాఖ మంత్రి షా ఆదేశాలు




ఢిల్లీ: గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపుర్లో రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. ఢిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్ లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్ కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

# ప్రపంచ కర్మాగారంగా భారత్

- సెమీకండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ ఇక్కడే
- ప్రస్తుత పరిణామాలపై ప్రపంచ దేశాల ఆసక్తి
- అనేక ప్రపంచ శిఖరాగ్ర సమావేశాలకు నాయకత్వం వహించిన ఘనత మనది
- భారత్లో విపక్షాలు "లుటియన్స్ జమాత్" మరియు "ఖాన్ మాకెట్ గ్యాంగ్" గా మారాయి
- ఎన్ఎక్స్టి కాన్క్లేవ్ 2025లో ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీః ప్రపంచ కర్మాగారంగా భారత్ రూపొందుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచ దేశాలు కొన్ని దశాబ్దాలుగా భారత్ ను ఓ ఉప శాఖగా చూశాయని.. కానీ ప్రస్తుతం ఆ విధానం పూర్తిగా మారిపోయిందని పేర్కొన్నారు. దేశ రాజధానిలో నిర్వహించిన ఎన్ఎక్స్టీ కాన్క్లేవ్లో భాగంగా ప్రధాని మాట్లాడుతూ.. భారత్ గురించి చాలా సానుకూల వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచ దేశాల ప్రజలు భారత్కు రావాలని కోరుకుంటున్నారన్నారు. "ప్రపంచం దశాబ్దాలుగా భారతదేశాన్ని తన బ్యాక్ ఆఫీస్ అని పిలిచేది, ఇప్పుడు దేశం ప్రపంచ కర్మాగారంగా అభివృద్ధి చెందుతోంది... ఇప్పుడు, భారతదేశం శ్రామిక శక్తి కాదు, "ప్రపంచ శక్తి" అని ప్రధాన మంత్రి అన్నారు. "ప్రపంచం మొత్తంలో ప్రజలు భారతదేశానికి రావాలనుకుంటున్నారు. నేడు, భారతదేశం ప్రతిరోజూ సానుకూల వార్తలు సృష్టించబడుతున్న దేశం. ఇక్కడ, వార్తలను 'తయారు చేయవలసిన' అవసరం లేదు. ప్రతిరోజూ కొత్త రికార్డులు సృష్టించబడుతున్నాయి. ఫిబ్రవరి 26న, ప్రయాగ్రాజ్లో ఐక్యత మహా కుంభ్ ముగిసింది. కోట్లాది మంది ప్రజలు నది ఒడ్డున ఉన్న తాత్కాలిక నగరానికి పవిత్ర స్నానం చేయడానికి ఎలా వస్తారో చూసి ప్రపంచం ఆశ్చర్యపోతోంది. భారతదేశం యొక్క నిర్వహణ మరియు ఆవిష్కరణ నైపుణ్యాలను ప్రపంచం చూస్తోంది. ప్రపంచం ఈ భారతదేశాన్ని వివరంగా తెలుసుకోవాలనుకుంటోంది..." అని ఆయన అన్నారు. భారతదేశం ఇటీవల అనేక ప్రపంచ శిఖరాగ్ర సమావేశాలకు నాయకత్వం వహించిందని మరియు ఐఎమ్ఈసిని రూపంలో ప్రపంచానికి "కొత్త ఆర్థిక మార్గాన్ని" అందించిందని ప్రధాన మంత్రి అన్నారు. "భారతదేశం అనేక ప్రపంచ శిఖరాగ్ర సమావేశాలకు నాయకత్వం వహిస్తోంది. ఇటీవల, ఫ్రాన్స్ లో జరిగిన ఏఐ శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే అవకాశం నాకు లభించింది. ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్లే ఏఐ శిఖరాగ్ర సమావేశానికి భారతదేశం సహ-హోస్ట్ గా ఉందిబీ ఇప్పుడు శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడం భారతదేశం వంతు. భారతదేశం జి20 శిఖరాగ్ర సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. భారతదేశం ప్రపంచానికి కొత్త ఆర్థిక మార్గాన్ని అందించింది - భారతదేశం-మధ్యప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ .ఇ20లో సభ్యుడిగా ఆఫ్రికన్ యూనియన్ను చేర్చుకోవడం ద్వారా మేము గ్లోబల్ సౌత్కు కూడా స్వరం ఇచ్చాము... మాకు, ద్వీప దేశాలు మా ప్రాధాన్యతలు."

ప్రతిపక్షాలను "లుటియన్స్ జమాత్" మరియు "ఖాన్ మాకెట్ గ్యాంగ్" అని పేర్కొంటూ, ప్రధాన మంత్రి మోదీ "వారు చాలా సంవత్సరాలుగా ఎంత మౌనంగా ఉన్నారో" చూసి తాను ఆశ్చర్యపోయానని అన్నారు.

"ప్రజా దావాల 'తీర్పుదారులు'గా ఉన్న వ్యక్తులు, అప్పుడప్పుడు కోర్టులను సందర్శించేవారు, అప్పట్లో స్వేచ్ఛ గురించి వారు ఎందుకు ఆందోళన చెందలేదు..." అని ప్రధాని మోదీ అన్నారు. "బ్రిటిష్ వారు ఒక చట్టాన్ని తీసుకువచ్చారు - డ్రామాటిక్ పెర్ఫార్మెన్స్ యాక్ట్ - 150 సంవత్సరాల క్రితం... ఈ చట్టం స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత కూడా ఉంది. అంటే 10 కంటే ఎక్కువ మంది పెళ్లి సమయంలో నృత్యం చేస్తుంటే, పోలీసులు వారిని వరుడితో పాటు అరెస్టు చేయవచ్చు. మా ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసింది. ఆ కాలపు ప్రభుత్వానికి మరియు నాయకులకు నేను ఏమీ చెప్పలేను" అని ఆయన అన్నారు. దేశం సెమీకండక్టర్లు మరియు విమాన వాహక నౌకలను తయారు చేస్తోందని, 'మఖానా' మరియు చిరుధాన్యాలు, ఆయుష్ ఉత్పత్తులు మరియు యోగా వంటి దాని సూపర్ ఫుడ్ లను ప్రపంచవ్యాప్తంగా ఆదరిస్తున్నారని మోదీ అన్నారు. "భారతదేశం కూడా ఒక ప్రధాన ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా మారింది మరియు దాని రక్షణ ఎగుమతి పెరుగుతోంది" అని ఆయన అన్నారు. భారతదేశాన్ని ఎటువంటి రంగు లేకుండా, ఉన్న విధంగానే ప్రదర్శించాలని ప్రధాని అన్నారు. "దీనికి ఎటువంటి మేకప్ అవసరం లేదు" అని ఆయన అన్నారు, దేశం నుండి వాస్తవ కథలు ప్రపంచానికి చేరాలని అన్నారు. ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచ శక్తిగా మార్పు చెందిందని మోదీ అన్నారు. సెమీకండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటిలో వేగంగా అభివృద్ధి చెందుతూ.. ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా మారిందని పేర్కొన్నారు. దేశంలో లభించే సూపర్ఫుడ్లైన మఖానా, మిల్లెట్ లు, ఆయుష్ ఉత్పత్తులు, మనం పాటించే యోగా, ధ్యానం వంటి వాటిని విదేశీయులు ఆచరిస్తున్నారన్నారు. మభాజపా నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు మూడోసారి పట్టం కట్టడం వారికి తమపై ఉన్న విశ్వాసాన్ని తెలియజేస్తోందని సంతోషం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ప్రారంభిస్తున్న కొత్త గ్లోబల్ న్యూస్ ఛానల్ దేశం సాధించిన విజయాలను.. స్థానిక ఉత్పత్తులకు ప్రచారం కల్పించాలనే తన ప్రయత్నాన్ని విదేశాలకు తెలియజేస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ అభివృద్ధిలో ముందడుగు వేస్తూ అనేక ప్రపంచవ్యాప్త కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తోందని అన్నారు. ఇటీవల పెద్దఎత్తున నిర్వహించిన మహాకుంభమేళా భారతదేశం పాటించే నిర్వహణానైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కాలంచెల్లిన అనేక చట్టాను రద్దు చేసి.. కొత్త వాటిని రూపొందించామని తెలిపారు.

# డీల్ కుదుర్చుకుంటే సరే.. లేదంటే మీ దారి మీదే

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ మధ్య వాగ్వాదం
- ఉక్రెయిన్ అతిపెద్ద సమస్యల వలయంలో చిక్కుకుందన్న ట్రంప్
- ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదన్న జెలెన్ స్కీ



వాసింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి మధ్య మీడియా ఎదుటే మాటల యుద్ధం చోటు చేసుకుంది. 'మాతో ఒప్పందం కుదుర్చుకుంటే సరే- లేదంటే మీ దారి మీరు చూసుకోండి' అని ట్రంప్ తెగేసి చెప్పారు. రష్యా చేస్తున్న యుద్ధానికి తెర దించడానికి శాంతి ఒప్పందం కుదర్చడం, దానికి బదులుగా ఉక్రెయిన్లోని అరుదైన ఖనిజాల తవ్వకానికి అనుమతించాలని అమెరికా చేసిన ప్రతిపాదనపై చర్చించడానికి జెలెన్ స్కీ శుక్రవారం శ్వేతసౌధానికి వచ్చారు. భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని ఆయన ఒత్తిడి చేశారు. ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ లకు ఇది ఆగ్రహం తెప్పించింది. ఉక్రెయిన్ అతిపెద్ద సమస్యల వలయంలో చిక్కుకుందని, దీని నుంచి గట్టెక్కడం అసాధ్యమని ట్రంప్ హెచ్చరించారు. దీనికి జెలెస్కీ కూడా అంతే స్థాయిలో బదులిచ్చారు. "మా దేశంలో మేం ఉంటున్నాం. దృఢసంకల్పంతో ఉన్నాం. ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదు. అయినా, మాకు మీ మద్దతు ఉన్నందుకు కృతజ్ఞతలు" అని చెప్పారు. ఈ క్రమంలోనే ఇరువురు నేతల మధ్య వాగ్వాదం జరిగింది. ఉక్రెయిన్- రష్యా మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో జెలెస్కీ వ్యవహార శైలి సరికాదని, చాలా విషయాలను ఇది క్లిష్ట తరం చేస్తుందని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "లక్షలాది మంది జీవితాలతో మీరు చెలగాటమాడుతున్నారు. మీ వ్యవహార శైలితో మూడో ప్రపంచయుద్ధం వచ్చేలా ఉంది. మీరు చేస్తున్న పనులతో దేశానికి చాలా చెడ్డపేరు వస్తోంది" అని జెలెన్ స్కీని ఉద్దేశించి ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కలగజేసుకున్నారు. గట్టిగా మాట్లాడొద్దని జెలెన్స్కీకి హితవుపలికారు. రెండు దేశాల మధ్య యుద్ధానికి ముగింపు పలకాలంటే దౌత్యం అవసరమని చెప్పారు. ఎలాంటి దౌత్యం? అంటూ జెలెన్స్కీ ఎదురు ప్రశ్నించారు. దీంతో వాన్స్ ఒకింత అసహనానికి గురయ్యారు. అధ్యక్షుడి కార్యాలయంలో ఇలా ప్రవర్తించడం సరికాదని అన్నారు.

**2 వారాల్లో యుద్ధం ముగిసిపోయేది: ట్రంప్**

వెంటనే వాన్స్కు మద్దతుగా ట్రంప్ మాటలు అందుకున్నారు. "మీకు 350 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం చేశాం. ఆయుధాలు సమకూర్చాం. ఊహించని స్థాయిలో మద్దతుగా నిలిచాం. మా సైనిక పరికరాలే లేకపోతే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం 2 వారాల్లో ముగిసి పోయేది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యలో కలగజేసుకున్న జెలెన్స్కీ "అవునవును.. నిజమే. రెండు రోజుల క్రితం ఇదే మాటలు పుతిన్ కూడా అన్నారు" అని బదులిచ్చారు. దీంతో ఒక్కసారిగా అవాక్కయిన ట్రంప్ ఆ వాగ్వాదానికి ముగింపు పలుకుతూ ఇలాంటి పరిస్థితుల్లో ఉక్రెయిన్తో వాణిజ్యసంబంధాలు నెరపడం కష్టమని వ్యాఖ్యానించారు. అయితే, అక్కడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు జేడీ వాన్స్ ఓ అడుగు ముందుకేశారు. "భిన్న అభిప్రాయాలు ఉండటం సహజమే. వాటిపై న్యాయపోరాటం చేయాలి. అంతేతప్ప మీడియా ఎదుట ఇలా ప్రవర్తించడం సరికాదు" అని అన్నారు. వెంటనే ట్రంప్ కలగజేసుకుంటూ ఇక్కడ ఏం జరుగుతుందో అమెరికా ప్రజలందరికీ తెలియడం ఒక విధంగా మంచిదే. అందుకే ఈ విషయాన్ని ఇంత వరకు బయటకు చెప్పలేదు. నిజమేంటో ఇప్పుడు ప్రజలందరికీ అర్థమవుతుంది. మేం చేసిన సాయానికి మీరు కృతజ్ఞులుగా ఉండాలి. అంతేతప్ప ఇలా ప్రవర్తించడం సరికాదు" అని అన్నారు. "ఎంతో మంది ప్రజలు చనిపోతున్నారు. మీ దగ్గర సైనిక బలగం కూడా తగ్గిపోయింది. అయినా మాకు శాంతి ఒప్పందం వద్దంటున్నారు. యుద్ధమే చేస్తామంటున్నారు. తక్షణమే శాంతి ఒప్పందానికి పచ్చజెండా ఊపాల్సిన అవసరం ఉంది. అప్పుడే మీ దేశంపై బుల్లెట్ల మోత ఆగుతుంది. మరణాలు ఆగుతాయి" అని ట్రంప్ కాస్త తీవ్ర స్వరంతోనే హెచ్చరించారు. దీనిపై జెలెన్ స్కీ స్పందిస్తూ, శాంతి ఒప్పందం గురించి మీ గత ప్రభుత్వనేతలను అడగండి. ఏం చెబుతారో వినండి అన్నారు. దీనికి సమాధానంగా గతంలో బైడెన్ ఉండేవారు అయన అంత స్మార్ట్ కాదు అంటూ ట్రంప్ బదులిచ్చారు. ఈ నేపథ్యంలో జెలెన్ స్కీ అమెరికాతో ఖనిజాల ఒప్పందంపై సంతకం చేయకుండానే అక్కడి నుంచి వెనుదిరిగారు. ఒక వేళ శాంతి ఒప్పందం కుదరకపోతే.. అమెరికా- ఉక్రెయిన్ మధ్య ఖనిజాల ఒప్పందం కూడా ముందుకు కదిలే అవకాశాలు కనిపించడం లేదు. భేటీ అనంతరం ట్రంప్ తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్ లో ఓ పోస్టు పెట్టారు. రష్యాతో శాంతి ఒప్పందానికి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సుముఖంగా లేరని అర్థమైందంటూ రాసుకొచ్చారు.

# యూఎస్ ఎయిడ్ నిలిపివేత

- భారత్లో మూడు ఆ క్లినిక్లు మూసివేత
- ట్రాన్స్ జెండర్ల కోసం ఏర్పాటుచేసిన క్లినిక్లు

న్యూఢిల్లీ: అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించే యూఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం భారత్ పై పడినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. యూఎస్ ఎయిడ్ నుంచి భారత్కు అందు తున్న సాయం నిలిచిపోవడంతో దేశంలో ట్రాన్స్జెండర్ల కోసం ఏర్పాటుచేసిన మూడు క్లినిక్ లు మూతపడినట్లుగా వార్తలు వస్తున్నాయి. దీనివల్ల దాదాపు 5 వేల మందికి వైద్యసేవలు అందట్లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. భారత్ లోని హైదరాబాద్, కళ్యాణ్, పుణె ప్రాంతాల్లో ఈ క్లినిక్లు ఏర్పాటుచేశారని నివేదికలు పేర్కొంటున్నాయి. 2021లో హైదరాబాద్లో మొదట ఈ ఆస్పత్రిని ప్రారంభించినట్లు సమాచారం. ఈ క్లినిక్ల ద్వారా ట్రాన్స్జెండర్లకు హార్మోన్ థెరపీపై అవగాహన, మందులు, మానసిక ఆరోగ్యంతో పాటు హెచ్ఐవీ, ఇతర లైంగికంగా సంక్రమించే వ్యాధులపై కౌన్సెలింగ్, సాధారణ వైద్య సంరక్షణ, న్యాయసహాయంతో సహ పలు సేవలను అందించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ సేవలు అందించడానికి ప్రతిఒక్కరికీ ఏడాదికి రూ.30 లక్షల వరకు అవుతుందని తెలిపాయి. ప్రస్తుతం యూఎస్ ఎయిడ్ నిధులు అందకపోవడంతో ఈ సేవలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. భారత్ లోని మూడు ట్రాన్స్ జెండర్ల క్లినిక్లు మూసివేసినట్లు వస్తున్న వార్తలపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ , రిపబ్లికన్ సెనెటర్ జాన్ కెన్నెడీ స్పందిస్తూ.. అమెరికా ప్రజలు చెల్లిస్తున్న పన్నుల వల్ల ఏ దేశాలు బాగుపడుతున్నాయో.. ఎవరికి నిధులు వెళ్తున్నాయో ఇప్పటికైనా అర్థం అయ్యిందా అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి, ఆ దేశాల అభివృద్ధికి, భద్రతకూ నిధులు సమకూర్చడానికి అమెరికా యూఎస్ఎయిడ్ను నెలకొల్పింది. ఈ సంస్థ ప్రపంచ దేశాలకు వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. కాగా అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వం చేసే వృథా ఖర్చులను తగ్గించడానికి ఎలాన్ మస్క్ నేతృత్వంలో డోజ్ సంస్థను రూపొందించారు. యూఎస్ ఎయిడ్) ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని మస్క్ ఆరోపించడంతో.. ఆయన సూచనల మేరకు తొలుత కొంతకాలంపాటు యూఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అనంతరం ఆ సంస్థలోని వేల మంది ఉద్యోగులను తొలగించి.. దానిని మూసివేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఇన్నాళ్లు యూఎస్ ఎయిడ్పై ఆధారపడిన దేశాలపై తీవ్ర ప్రభావం పడింది.

# 22న కర్ణాటక రాష్ట్ర బంద్..

- కేఎస్ ఆర్టీసీ సిబ్బందిపై మరాఠాల వేధింపులను సహించం
- కన్నడ సంఘాల ఐక్యకూటమి అధ్యక్షుడు వాటాళ్



బెంగళూరు: మహారాష్ట్రలో కేఎస్ ఆర్టీసీ సిబ్బందిపై దాడి, బస్సులకు రంగులు వేయడంతోపాటు బెళగావిలో మరాఠీ మాట్లాడలేదని కండక్టర్పై దాడిని ఖండిస్తూ మార్చి 22న రాష్ట్రబంద్కు కన్నడ సంఘాల ఐక్యకూటమి అధ్యక్షుడు వాటాళ్ నాగరాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కన్నడ సంఘాల ముఖ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వాటాళ్ నాగరాజ్ మీడియాతో మాట్లాడుతూ కర్ణాటకలోనే కన్నడిగులను వేధించడం, మహారాష్ట్రకు వెళ్లే బస్సులు, సిబ్బందిపై దాడి చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. మార్చి 7న బెళగావి ఛలో జరుపుతున్నామని, 11వ తేదీ మేకెదాటు ప్రాజెక్టు అమలు చేస్తూ అత్తిబెలె సరిహద్దును బంద్ చేస్తామన్నారు. 16న హొస్కోటె టోల్ బంద్ చేస్తామని, 22వ తేదీన కర్ణాటక బంద్కు పిలుపునిచ్చామన్నారు. బెంగళూరులో భారీ ర్యాలీ నిర్వహించేందుకు తీర్మానించామన్నారు. టౌన్ హాల్ నుంచి ఫ్రీడంపార్కు దాకా ర్యాలీ కొనసాగుతుందన్నారు. అన్ని ప్రజాసంఘాలు, కార్మికసంఘాలను ఆహ్వానించా మని, అందరూ మద్దతు తెలిపారన్నారు. ముఖ్యనాయకులు ప్రవీణ్శెట్టి, సా.రా.గోవిందు, కేసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కర్ణాటక రక్షణా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నారాయణగౌడ స్పందిస్తూ రాష్ట్ర బంద్ కు తమ మద్దతు లేదని ప్రకటించారు.

# ఉత్తరాఖండ్ ఘటనలో నలుగురి మృతి

### మంచు చరియల కింద ఇంకా ఐదుగురు

### కొనసాగుతున్న సహాయక చర్యలు

ఉత్తరాఖండ్ : ఉత్తరాఖండ్ లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడిన సంగతి తెలిసిందే. వాటిని తొలగిస్తున్న కార్మికుల్లో 55 మంది అక్కడే చిక్కుకుపోయారు. నిన్నటి నుంచి కొనసాగుతోన్న సహాయక చర్యల్లో భాగంగా 50 మందిని ఆర్మీ రక్షించింది. అయితే వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండగా.. జోషిమఠ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నలుగురు ప్రాణాలు కోల్పోయారని తెలిపింది. ఇంకా ఐదుగురిని కాపాడేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. బద్రీనాథ్ క్షేత్రానికి సమీపంలో ఛమోలీ జిల్లాలోని మనా గ్రామం వద్ద శుక్రవారం మంచు చరియలు విరిగిపడిన ఘటన చోటుచేసుకుంది. ఇది భారత్-టిబెట్ సరిహద్దులో మన దేశానికి చెందిన చివరి గ్రామం. జాతీయరహదారిపై భారీగా పేరుకుపోయిన మంచుమేటలను సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) సిబ్బంది తొలగిస్తున్నప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రదేశం సముద్ర మట్టానికి 3,200 మీటర్ల ఎత్తులో ఉంది. మంచుతో కూడిన వర్షం దట్టంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. నిన్న 33 మందిని, ఈ రోజు 17 మందిని ఆర్మీ కాపాడింది. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో హెలికాప్టర్ లో జోషిమఠ్ లోని సివిల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు భారత ఆర్మీ తెలిపింది.



# పోసాని కృష్ణమురళికి స్వల్ప అస్వస్థత..

అన్నమయ్య జిల్లా: పోసాని కృష్ణమురళి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన చంద్రబాబు నాయుడుని, పవన్ కళ్యాణ్ను, నారా లోకేష్ను దూషించిన ఘటనలకు సంబంధించి అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులోనే ఏపీ పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేయగా కోర్టు 14 రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. కోర్టు రిమాండ్ విధించడంతో ప్రస్తుతం పోసాని కృష్ణమురళి అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలులో ఉన్నారు. జైలులో ఉండగానే శనివారం మధ్యాహ్నం ఛాతిలో నొప్పిగా ఉందని ఆయన జైలు సిబ్బందికి చెప్పారు.

దాంతో వెంటనే పోలీసులు ఆయన్ను రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయనకు వైద్య పరీక్షలు చేశారు. ఆ తరువాత మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

**నేరాన్ని అంగీకరించిన పోసాని** గురువారం రాత్రి పోసాని కృష్ణమురళిని జడ్జి ఎదుట హాజరుపరిచారు. ఆ సమయంలో ఓబులవారిపల్లె పోలీసులు ఇచ్చిన డాక్యుమెంట్స్లో ఆయన నేరాన్ని అంగీకరించినట్లుగా ఉన్న పత్రాలు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. వైసీపీ నేత, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి రాసిచ్చిన స్క్రిప్టునే చదివాను. ఆ వీడియోలను వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ సజ్జల భార్గవ్ వైరల్ చేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టి తద్వారా వైఎస్ జగన్కు మేలు చేసేందుకే ఇలా చేశాను అని పోసాని కృష్ణమురళి ఇచ్చిన వాంగ్మూలంలో తన నేరాన్ని అంగీకరించినట్లుగా ఉందని తెలుస్తోంది.

# త్వరలో ఉపఎన్నికలు

**● బీఆర్ఎస్ లో చేరిన పలువురు కార్యకర్తలు ● రేవంత్ రెడ్డి ఒక్క మంచి పని చేయలేదు ● రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయి ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్లో కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని అన్నారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం గులాబీ వనంలోకి వస్తున్న అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. నిన్న కాంగ్రెస్ మీటింగ్ లో మూడు ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయని అన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు.

మరోవైపు.. ఎస్ఎల్బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమీషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్ఎల్బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళ్లు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్ఎల్బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు

# 5 మృతదేహాల వెలికి తీత?

**● మూడింటి కోసం ముమ్మర గాలింపు ● సాయంత్రం వరకు మిషన్ పూర్తి చేసేందుకు యత్నం**




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఎస్ఎల్బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు దుర్మరణం పాలైన విషయం విదితమే. మృతదేహాలను బయటకు తీసుకొచ్చేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సాయంత్రంలోపు మృతదేహాలను వెలికి తీసేందుకు ముమ్మర ప్రయాత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే 5 మృతదేహాలను బయటకు తీసినట్లు తెలుస్తోంది. మరో మూడు మృతదేహాల కోసం రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయి. ఇప్పటికే జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ (ఎన్జీఆర్ఐ) శాస్త్రవేత్తలు

లోపలికి వెళ్లి.. జీపీఐ మిషన్, ఆక్వాయి ద్వారా భూమిలోపల మృతదేహాలను ఉన్నట్లు గుర్తించి మార్కింగ్ వేశారు. నేడు ఆ ప్రదేశానికి చేరుకున్న రెస్క్యూ టీం అక్కడున్న బురదను తొలగించింది. అనంతరం లోపల ఉన్న అయిదు మృతదేహాలను వెలికి తీసినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. గాంధీ, ఉస్మానియాకు చెందిన మెడికల్ టీం సాయంత్రం వరకు ఇక్కడికి వస్తుంది. మిగతా మూడు మృతదేహాలు టీబీసీ మిషన్ దగ్గర ఉన్నాయని భావించారు. వాటిని కూడా సాయంత్రంలోపు వెలికి తీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే చనిపోయి చాలా రోజులు అవుతుంది కాబట్టి ఆ మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిలో ఉంటాయి కాబట్టి ఇక్కడే పోస్టుమార్టం నిర్వహించేందుకు అధికారులు యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. మృతదేహాలు గుర్తుపట్టే విధంగా ఉంటే.. పోస్టుమార్టం అనంతరం అంబులెన్స్లలో తమ సొంత స్థలాలాకు పంపించడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఒక వేళ మృతదేహాలు కుళ్లి పోయిన స్థితిలో, గుర్తు పట్టడానికి రాకుంటే వాటిని గాంధీకి తరలించి డిఎన్ఏ టెస్టులు నిర్వహిస్తారు. ఎట్టకేలకు ఈ రోజుతో మృతదేహాలను వెలికి తీసే అవకాశం కనిపిస్తోంది

## మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహిళా దినోత్సవ సందర్భంగా అవని స్వచ్ఛంద సంస్థ పైకేరన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ రన్ లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మహిళా శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. శనివారం అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 16, 2025 ఆదివారం నిర్వహిస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ క్యాబినెట్ మంత్రివర్యులు ధనసరి సీతక్క, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, శేరి లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా 5కే రన్ ఫ్లయ్యర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శీతక్క మాట్లాడుతూ మహిళలకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలని గౌరవిస్తూ చేసే పైకేరం కార్యక్రమానికి అధిక సంఖ్యలో అందరూ హాజరు కావాలని ఆరోగ్యంగా, ఆనందంగా పాల్గొంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఎక్స్ కార్పొరేటర్ భాను ప్రసాద్, కూన సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మధు, ఎల్లాజీ, యశ్వంత్, పద్మ, గాయత్రి అవని స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# కేబినెట్ విస్తరణలో రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వాలి

**● కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరిగినా రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో సగం జనాభా.. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే ఉన్నారని తెలిపారు. సగం జనాభా ఉన్న చోట ఒక్క మంత్రి కూడా లేడన్నారు. గెలిచిన వాళ్లలో తాను ఒక్కడినే ఉన్నట్లు చెప్పారు. తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని పేర్కొన్నారు. సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదు అనుకుంటే.. తన స్థానంలో ఎవరిని గెలిపించమంటే వాళ్లను గెలిపిస్తానని ప్రకటించారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కనీసం ఆరుగురు మంత్రులు ఉండేవాళ్లు అని గుర్తుచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక నేతలకు మంత్రి పదవి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక పార్టీలోకి ఎవరొచ్చినా గౌరవం ఇవ్వాలి.. కానీ పదవులు ఇవ్వొద్దు అని కోరారు. కొత్తగా చేరిన వాళ్లను మంత్రులుగా తీసుకోవద్దని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కన పెట్టడం సరైంది కాదని హితవు పలికారు. కనీసం పదేండ్లు కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రూపు 2 పోస్టులను పెంచాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; గ్రూప్ 2 పోస్టులను 783 నుంచి 3 వేలకు పెంచాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యకులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు లేఖ రాశారు. గ్రూప్ 2 పోస్టులు పెద్ద మొత్తంలో వస్తాయి కానీ సంబందిత శాఖ అధికారులు తప్పుడు లెక్కలు చేసి తక్కువ చూపిస్తున్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదు. వీటిని వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్–2 లో శాఖల బట్టి 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు. 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 ్రా ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్–2 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదు. వీటిని వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్–2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. అలాగే గత 10 సంవత్సరాలుగా గ్రూప్–1 స్థాయి పోస్టులు, గ్రూప్–2 పోస్టులలో ఎంతమంది రిటైర్ అయ్యారు. ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారు. లెక్కించి భర్తీ చేయాలి. కొత్త తరాన్ని - యువతరాన్ని డైరెక్టు రికట్ మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలోకి తీసుకువస్తే సమర్థవంతమైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుంది. యువత శక్తి-యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయోగించ వచ్చును. యువతను పాలనరంగం లోకి తీసుకువస్తే ఉత్సాహంతో, అంకిత భావంతో నిజాయితీగా పని చేస్తారు.

# ప్రతి నియోజకవర్గానికి ఒక మోడల్ స్కూలు ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

**● జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించండి ● ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పై 3న శాసనసభ్యులతో వర్క్ షాపు నిర్వహణ ● పిజి ఫీజు రీఎంబర్స్ మెంట్ పునరుద్ధరణకు చర్యలు ● అమరావతిలో ఎఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులను వేగవంతం చేయండి ● ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పై విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష**

అమరావతి: ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం జాతీయ, అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ విధానాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎపి మోడల్ ఎడ్యుకేషన్ లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాలవిద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఎపి మోడల్ ఎడ్యుకేషన్, జిఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈనెల 3వతేదీన శాసనసభ్యులతో ఉండవల్లి నివాసంలో వర్క్ షావు నిర్వహించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీ మేరకు పిజి ఫీజు రీఎంబర్స్ మెంట్ అమలుకు విధివిధానాలు రూపొందించాల్సిందిగా ఆదేశించారు. అపార్ ఐడి ద్వారా కెజి నుంచి పిజి వరకు విద్యార్థుల పురోగతి ట్రాక్ చేయాలని సూచించారు. యాక్టివ్ లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి సారించాలని కోరారు. అమరావతిలో వరల్డ్ క్లాస్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఎఐ యూనివర్సిటీ ఏర్పాటుకు పనులను వేగవంతం చేయాలని అన్నారు. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఒకేషనల్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపర్చి, ఎంప్లాయ్ మెంట్, ఎంటర్ ప్రైజింగ్ పై దృష్టిసారించాలని సూచించారు. జిల్లాల వారీగా ఏర్పాటు చెయ్యాలి అనుకుంటున్న పరిశ్రమల క్లస్టర్లకు అవసరమైన నైపుణ్యం గల యువతను సిద్ధం చేసే బాధ్యత స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ తీసుకోవాలని అన్నారు.



పాఠశాల విద్య నుంచి ఇంటర్, డిగ్రీవరకు చేరని డ్రాపవుట్స్ ను కనీస స్థాయికి తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు స్కూలు మేనేజ్ మెంట్ కమిటీ (ఎస్ఎంసి)లను బలోపేతం చేసి, వారిని భాగస్వామ్యులను చేయాలి, సోషల్ గ్రూప్స్, ప్రాంతాల వారీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత పాలకులు చేసిన తప్పిదాల కారణంగా పాఠశాల విద్యలో నెలకొన్న డొల్లతనాన్ని ఇటీవల అసర్ నివేదిక బహిర్గతం చేసింది, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీపై దృష్టిపెట్టాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను కూడా సమీక్షించాలని అన్నారు.

గ్రామస్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు స్పోర్ట్స్ లీగ్స్ నిర్వహించి క్రీడలను ప్రోత్సహించాల్సిందిగా సూచించారు. కేవలం విద్యా సంబంధ అంశాలపైనేగాక కోకరిక్యులర్ యాక్టివిటీస్ పై దృష్టి పెట్టాల్సిందిగా సూచించారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యాన్ని సాధించేందుకు కళాశాలల వారీగా ఎప్పటికప్పుడు ప్లేస్ మెంట్స్ ను ట్రాక్ చేస్తూ, ఎపిఎస్ఎస్డిసి ద్వారా నైపుణ్యాభివృద్ధికి చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి గణేష్ కుమార్, కెపిఎంజి ప్రతినిధులు నారాయణన్ రామస్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

# వలసలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యం

**మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాల్లో మంత్రి నారా లోకేష్**

**పాదుకా పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్న మంత్రి**



కర్నూలుః రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే తమ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయంలో మంత్రి పర్యటించారు. శ్రీ రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. మార్చి 1వ తేదీ శనివారం నుంచి ఆరు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. 6వ తేదీ శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ రాఘవేంద్రస్వామి పీఠాన్ని అధిష్టించిన పరమ పవిత్ర రోజును పురస్కరించుకుని మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థుల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 404వ పాదుకా పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే దేవుడు శ్రీ రాఘవేంద్రస్వామి. రాఘవేంద్రస్వామి గురువైభవోత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలి. ఇందుకోసం అహర్నిశలు కృషిచేస్తాం. రాయలసీమలో వలసలు లేకుండా చూడాలన్నదే మా లక్ష్యం. వర్షాలు బాగా కురవాలని కోరుకుంటున్నాను. ప్రజలు, దేవుని ఆశీస్సులు మాకు ఉండాలని అన్నారు. పట్టాభిషేక మహోత్సవం అనంతరం మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు వారు మంత్రి లోకేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మాంచాలమ్మ అమ్మవారిని దర్శించుకుని మంత్రి నారా లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## రథోత్సవంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్



పట్టాభిషేక మహోత్సవం అనంతరం ఆలయంలో నిర్వహించిన రథోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, అశేష భక్త జనసందోహం మధ్య రథాన్ని లాగారు. శ్రీ రాఘవేంద్రస్వామి నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, మంత్రాలయం టీడీపీ ఇంఛార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాసాలకు వేళాయె

# కనిపించిన నెలవంక..

### రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం..

హైదరాబాద్ : రంజాన్ మాసం నెలవంక కనిపించింది. నెలవంక కనిపించడంతో రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు మార్చి 2 వ తేదీ నుండి అంటే ఆదివారం నుండి ప్రారంభించనున్నారు. మాసం ప్రారంభం కావడంతో ఉపవాసాలను ముస్లిం సోదర సోదరీమణులు ఆచరిస్తారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలు ఉపవాసాన్ని ఆచరించడం ఆచారంగా వస్తోంది. నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షను ముస్లింలు ఆచరించడం విశేషం. అంతేకాకుండా 5 వూటల నమాజును ఆచరించడంతో పాటు, తరావీహ్ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహిస్తారు. రంజాన్ మాసంలో ఉపవాసం ఆచరించి అల్లాహ్ ను పూజించడం ద్వారా ముస్లింలు తమ భక్తితత్వాన్ని చాటుకుంటారు.

ఉపవాసాల సందర్భంగా తెల్లవారుజామున సహరి ద్వారా భోజనాన్ని స్వీకరిస్తారు. ఆ తర్వాత ఎటువంటి ఆహారాన్ని, నీటిని స్వీకరించకుండా ఉపవాస దీక్షను ముస్లింలు సాయంత్రం వరకు కొనసాగిస్తారు. మగ్ రిబ్ నమాజ్ కు ముందు ఇఫ్తార్ ద్వారా ఉపవాస దీక్షను విరమిస్తారు. ఇలా నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్ష ఆచరించిన అనంతరం రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు జరుపుకుంటారు. ఈ రంజాన్ మాసంలో పవిత్ర గ్రంథం ఖురాన్ ను పఠిస్తూ, ఎక్కువ సమయం అల్లాహ్ సేవకు కేటాయిస్తారు. అయితే ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులను అందించడం మన దేశంలో మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు.

ఈ మాసంలో ముస్లింలు దానధర్మాలు చేస్తారు. ఉపవాసాలు ఆచరించడం వెనుక పేదల ఆకలికేకలను అర్థం చేసుకొని, సాయం అందించాలన్న దృక్పథం కలిగించడమేనని ముస్లిం మత పెద్దలు తెలుపుతారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ఈ నెల మొత్తం ముస్లింల ప్రార్థనా మందిరాలైన మసీదులు కిటకిటలాడుతాయి. ఇప్పటికే మసీదులను ప్రత్యేక ఆకర్షణగా అలంకరించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇప్పటికే ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు ఒక గంట సమయం ముందుగా కార్యాలయాల నుండి వెళ్లే అవకాశాన్ని కల్పించాయి.

ఏపీలో మసీదులలో పని చేసే ఇమామ్, మౌజన్ లకు అందించే పెండింగ్ గౌరవ వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది. దీనితో రంజాన్ మాసానికి ముందుగానే తమకు ప్రభుత్వం కానుక అందించిందని ముస్లిం సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. రంజాన్ మాసం ప్రారంభం సంధర్భంగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నెల వంక కనిపించింది. పవిత్ర రంజాన్ మాసం ఆరంభమైంది. నెలంతా ఉపవాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు లోకేష్ ట్వీట్ చేశారు. అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో కఠోర ఉపవాస దీక్షలు సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు లోకేష్ తెలిపారు.

**హైదరాబాద్ నగర వాసులకు గుడ్ న్యూస్..**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాదీలకు గుడ్ న్యూస్ చెప్పారు. ముందుగా నెలవంక కనిపించిన సంధర్భంగా ముస్లింలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల సంధర్భంగా వ్యాపారులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 24 గంటలూ దుకాణాలు ఓపెన్ చేసేందుకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 2 వ తేదీ నుండి మార్చి 31 వరకు ఈ నిబంధనలు వర్తించనున్నాయి. దీనితో చార్మినార్ వద్ద మిడ్ నైట్ షాపింగ్ కు వ్యాపారులు సిద్దమవుతున్నారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
2 మార్చి 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# అఖండ 2- తాండవం

## హిమాలయాల్లో రెక్కీ చేస్తున్న బోయపాటి

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. అఖండ 2: తాండవం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ సినిమా కోసం హిమాలయాల్లో రెక్కీ చేస్తున్నారు. హిమాలయాల్లోని అద్భుతమైన ప్రదేశాలలో కొన్ని ఎక్స్ ట్రార్డినరీ సన్నివేశాలను చిత్రీకరించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఈ సన్నివేశాలు మూవీలో మెయిన్ హైలైట్ కానున్నాయి. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు.



# 'కన్నప్ప' సెకండ్ టీజర్


శివ భక్తుడైన కన్నప్ప పురాణ కథను ఆధారంగా చేసుకుని విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీ ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా కన్నప్ప టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌లోని ఒక్కో



షాట్, యాక్షన్ సీక్వెన్స్, విజువల్స్ అన్నీ కూడా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా ఉన్నాయి. మరీ ముఖ్యంగా విష్ణు చేసిన యాక్షన్ సీక్వెన్స్, శివపార్వతులుగా అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ కనిపించిన తీరు.. టీజర్ చివర్లో రుద్రుడిగా ప్రభాస్ ఎంట్రీ.. ఆ క్లోజప్ షాట్స్‌కు అభిమానులతో పాటుగా, సినీ లవర్స్ అంతా ఫిదా అయ్యేలా ఉంది. ఈ రెండో టీజర్‌తో కన్నప్ప మీద అంచనాలు మరింతగా పెరిగాయి.

# రామాయణాకు ఆస్కార్

నితేష్ తివారీ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రామాయణం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. రామయణ పేరుతో రూపొందుతున్న ఈ సినిమా గురించి చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా ఎంగో గొప్పగా చెప్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా రామాయణం గొప్పతనం తెలియాలనే టార్గెట్ తోనే రామాయణ ను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రామాయణకు ఆస్కార్ వస్తుందా అని నమిత్‌కు ఎదురైన ప్రశ్నకు ఆయన స్పందించారు. విజువల్స్ కీలకంగా ఉండనున్న ఈ సినిమా కచ్చితంగా ఆస్కార్ సాధించగలదనే నమ్మకం తనకుందని, ఇంకా చెప్పాలంటే ఒక సినిమా విజయమనేది మన మీదే ఆధారపడి ఉంటుందని ఆయన అంటున్నారు. సినిమాను మనం ఏ రేంజ్ లో ప్రమోట్ చేస్తామనే దానిపైనే సక్సెస్ డిపెండ్ అవుతుందని, సినిమాకు ప్రమోషన్స్ చాలా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. గోవిందా భార్య! మొన్నామధ్య ఏ స్టార్ హీరో రామాయణం కథను తీస్తే ఆ సినిమా విమర్శల పాలైందని, దాన్ని దృష్టిలో పెట్టుకునే రామాయణ విషయంలో తామెన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఆయన వెల్లడించారు. రామాయణం లాంటి కథను తెరకెక్కించే అవకాశం అందరికీ రాదని, అందుకే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా దీన్ని జాగ్రత్తగా రూపొందిస్తున్నట్టు నమిత్ తెలిపారు. దేశం గర్వించేలా తెరకెక్కుతున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా అందరూ సెలబ్రేట్ చేసుకోవాలని, హాలీవుడ్ మూవీ ఓపెన్ హైమర్ కు ఎలాంటి గుర్తింపు దక్కిందో అలాంటి గుర్తింపే ఈ రామాయణకు కూడా రావాలని, ఈ సినిమాను నిర్మించే ఛాన్స్ దక్కడమే తన అదృష్టంగా భావిస్తున్నానని, ఈ మూవీతో హిస్టరీ క్రియేట్ చేయగలమని ధీమా వ్యక్తం చేశారు నిర్మాత నమిత్. ఇండియన్ సినిమాల్లో మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో రాముడుగా రణ్‌బీర్ కపూర్ కనిపించనుండగా, సీతగా సాయి పల్లవి నటిస్తోంది. కన్నడ స్టార్ హీరో యశ్ రావణాసురుడి పాత్రలో, సన్నీ డియోల్ హనుమంతుడిగా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ నటించనున్నట్టు సమాచారం.



# మార్చి 21న థ్రిల్లర్ షణ్ముఖ

తెలుగులో మంచి కంటెంట్‌తో వచ్చిన డివోషనల్ థ్రిల్లర్‌కు మంచి ఆదరణ వుంది. తెలుగులోనే కాకుండా ఆసక్తిని కలిగించే నేపథ్యంతో రూపొందే డివోషనల్ చిత్రాలకు అన్ని భాషల్లో మంచి ఆదరణ వుంటుంది. ఇప్పుడు ఆ జాబితాలో చేరడానికి రెడీ అవుతున్న డివోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ 'షణ్ముఖ'. పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో ఆది సాయికుమార్ కథానాయకుడు. అవికాగోర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోంది. కాగా ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా దర్శకుడు షణ్ముగం సాప్పని మాట్లాడుతూ " ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పోలీసాఫీసర్‌గా ఆది కనిపిస్తాడు. ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఓ అద్భుతమైన పాయింట్‌తో రూపొందుతున్న డివోషనల్ థ్రిల్లర్ ఇది. విజువల్ వండర్‌లా, అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. డివోషనల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రతి పాత్ర హైలైట్‌గా వుంటుంది. అందరూ ఫ్యామిలీతో చూడదగ్గ డివోషనల్ థ్రిల్లర్ ఇది.




# 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో ట్రైలర్

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతులు మీదుగా 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో ట్రైలర్ విడుదలైంది. యూత్ ని కట్టిపడేసే కంటెంట్ తో వస్తున్న తాజా చిత్రం 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో. సత్య ఆర్ట్స్ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సత్య కోమల్ నిర్మిస్తున్న 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రాన్ని శ్రీ హర్ష మన్నె దర్శకత్వం వహించారు. చ90 %ం% వెబ్ సిరీస్ తెరకెక్కించిన ఎంఎన్‌ఓపీ అధినేత రాజశేఖర్ మేడారం సహకారంతో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సౌండ్ మిక్సింగ్ విభాగంలో గ్రామీ అవార్డును అందుకున్న పీ.ఏ దీపక్ 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో చిత్రానికి పనిచేయడం విశేషం. ఈ చిత్రం ట్రైలర్ విడుదల చేసిన రాఘవేంద్రరావు సినిమా కాస్ట్ అండ్ క్రూ ను అభినందించారు. నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా ఉందని మెచ్చుకున్నారు. మార్చి 7న విడుదల అవుతున్న 14 డేస్ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలలో నటించిన అంకిత్ కొయ్య హీరోగా నటిస్తుండగా ఆయన సరసన శ్రియ కొంతం హీరోయిన్ గా నటిస్తున్నారు. సినిమా ఆద్యంతం యువతను ఆకట్టుకునేలా, లవ్, కామెడీ సన్నివేశాలతో తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. గర్ల్ ఫ్రెండ్ ను కలవడానికి వెళ్లిన కుర్రాడు అనుకోకుండా అదే ఇంట్లో 14 రోజులు ఉండాల్సి వస్తే ఏంటి పరిస్థితి అనే పాయింట్ చుట్టూ అల్లుకున్న కథ ఇది.



# సంతాన ప్రాప్తిరస్తు 'జాక్ రెడ్డి' క్యారెక్టర్



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి టాలెంటెడ్ డైరెక్టర్, యాక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన 'జాక్ రెడ్డి' క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. జాక్ రెడ్డి ఫ్యునెరల్ సర్వీసెస్ అందించే జాక్ రెడ్డికి కుల పట్టింపు కాస్త ఎక్కువే. శతకకర్త వేమన (వేమారెడ్డి) కూడా తమ కులం వాడేనని గర్వంగా చెప్పుకుంటాడు జాక్ రెడ్డి. శవాలతో పాటు సమస్యల్ని కూడా పూడ్చిపెట్టే జాక్ రెడ్డి బాడీ లాంగ్వేజ్ సీరియస్ గా కనిపిస్తున్నా ప్రేక్షకులకు హిలేరియస్ గానే ఉండనుంది. 'జాక్ రెడ్డి' క్యారెక్టర్ ను తనదైన స్టైల్ లో పర్ ఫార్మ్ చేశారు తరుణ్ భాస్కర్.

# స్ట్రీమింగ్ కు రెడీ అయిన చెఫ్ మంత్ర ప్రాజెక్ట్ K

ఆహా ఓటీటీ మరో ఎగ్జైటింగ్ ప్రోగ్రాంను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. సుమ కనకాల హోస్ట్ గా వ్యవహరిస్తున్న "చెఫ్ మంత్ర ప్రాజెక్ట్ %ఖ%" మార్చి 6వ తేదీ నుంచి ప్రతి గురువారం రాత్రి 7 గంటలకు ఆహాలో స్ట్రీమింగ్ కు రానుంది. చెఫ్ మంత్ర సీజన్ 1 టేస్టీ ఎంటర్ టైన్ మెంట్ ను ఈ సీజన్ 2 మరింతగా అందించనుంది. ప్రాజెక్ట్ కె అంటే ఏంటి అనేది ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. సుమతో పాటు నటుడు జీవన్ కుమార్ చెఫ్ మంత్ర ప్రాజెక్ట్ కెలో తనవంతు వినోదాన్ని జోడించనున్నారు. అమర్ దీప్–అర్జున్, దీపికా రంగరాజు–సమీరా భరద్వాజ్, సుప్రిత–యాదమ్మ రాజు, ప్రషు–ధరణి మరియు విష్ణుప్రియా–పృథ్వీ జోడీ రుచికరమైన వంటకాలు ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నారు. తెలుగింటి వంటలతో పాటు సర్ ప్రైజ్ చేసే క్రియేటివ్ వంటకాలు ప్రతి ఎపిసోడ్ లో చెఫ్ మంత్ర ప్రాజెక్ట్ కె అందించనుంది. ఈ సీజన్ ప్రోమో ఇప్పటికే రిలీజై సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఈ సందర్భంగా ఆహా కంటెంట్ హెడ్ వాసుదేవ్ కొప్పినేని మాట్లాడుతూ – ఆహా ఐదేళ్ల యానివర్సరీ జరుపుకుంటున్న 2025 మాకు ఎంతో ప్రత్యేకమైనది. ప్రేక్షకులకు ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ కంటెంట్ అందించేందుకు ప్రయత్నిస్తున్నాం అన్నారు.






# "దిల్ రూబా" లిరికల్ సాంగ్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్ గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "దిల్ రూబా" నుంచి మోస్ట్ అవేటెడ్ సాంగ్ 'కన్నా నీ..' రిలీజ్ చేశారు. 'కన్నా నీ..' పాటను టాలెంటెడ్ మ్యుజీషియన్ సామ్ సీఎస్ అద్భుతమైన ట్యూన్ తో కంపోజ్ చేశారు.

# మే లో మూడు భారీ సినిమాలు



2025లో అప్పుడే రెండు నెలలు కంప్లీట్ అయిపోయాయి. అయితే ఇప్పటి వరకు అనేక సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి. కొన్ని హిట్స్ గా మారాయి. మరికొన్ని అంచనాలకు మించి రాణించాయి. ఇంకొన్ని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టాయి. అయితే ఎప్పటిలానే పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. అయితే మార్చిలో వివిధ సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. కిరణ్ అబ్బవరం దిల్ రూబా సహా అనేక చిత్రాలు రిలీజ్ కానున్నాయి. బాక్సాఫీస్ వద్ద తమ లక్ ను టెస్ట్ చేసుకోనున్నాయి. అదే సమయంలో ఇప్పుడు మే నెలలో విడుదల కాబోయే సినిమాల కోసం జోరుగా చర్చ సాగుతోంది. నేచురల్ స్టార్ నాని.. హిట్ 3 మూవీతో మే నెలను స్టార్ట్ చేయనున్నారు. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమాలో నాని అర్జున్ సర్కార్ గా పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తారని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది. రీసెంట్ గా వచ్చిన టీజర్ కు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. భారీ బజ్ క్రియేట్ చేసింది. హిట్ ఫ్రాంచైజీలో మూడో సినిమాగా వస్తుండడం, ఇప్పటికే స్ట్రాంగ్ ఫ్యాన్ బేస్ ఉండటంతో.. హిట్ 3 విజయం సాధిస్తుందని అంటున్నారు. హిట్ 3 రిలీజ్ కాబోయే మే1న కోలీవుడ్ స్టార్ హీరో సూర్య రెట్రోతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాపై మంచి హోప్స్ పెట్టుకున్నారు. గోవిందా భార్య! రీసెంట్ గా కంగువా ఫ్లాప్ అవ్వడంతో సూర్య.. ఈ మూవీతో హిట్ కొడతారని అంతా అంచనా వేస్తున్నారు. వింటేజ్ యాక్షన్ నేపథ్య చిత్రంగా మూవీ ఉండనుందని టాక్.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.